నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
సోమవారం 29 జనవరి 2024 : పేజీలు 11

## జగన్ పాలనలో సంక్షేమం మేడిపండు చందం : నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని జగన్ పాలనలో సంక్షేమం మేడిపండు చందంగా తయారైందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు సమర్ధవంతంగా అమలు చేసిన పథకాలకే పేర్లు మార్చి జగన్ ప్రచారం చేసుకుంటున్నట్లు ఆయన ఆరోపించారు. పావలా కోడికి ముప్పావలా ఖర్చు అన్నట్లు పనికంటే ప్రచార ఖర్చు ఎక్కువ అన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు ఇచ్చింది గోరంత అయితే ధరలు పెంచి ప్రజల నుంచి లాక్కున్నది కొండంత అన్నారు. 8 సార్లు కరెంటు ఛార్జీలు, 3 సార్లు ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెంచిందని వైకాపా ప్రభుత్వంపై మండిపడ్డారు. పెట్రోలు, డీజల్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. మట్టి ముంత ఇచ్చి వెండి చెంబు దొంగిలించినట్లుందని ఎద్దేవా చేశారు. జగన్ తనను అర్జునుడితో పోల్చుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉత్తర కుమారునితో పోల్చుకుంటే సమంజసంగా ఉంటుందన్నారు. మేనిఫెస్టోలోని 99 శాతం అంశాలను అమలు చేసినట్లు జగన్ చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. వాస్తవంగా 99 శాతం అమలు కాలేదని, నవరత్నాలు నకిలీరత్నాలయ్యాయని తెలిపారు.

**షర్మిల సభకు ఘనంగా ఏర్పాట్లు :** సోమవారం కడపలోని జయరాజ్ గార్డెన్ లో కడప, అన్నమయ్య మిగతా 2లో

## 'సీతారామయ్య'తోనే సీమ పర్యాటకానికి జీవం



## రైతాంగ సమస్యలపై త్వరలో చర్చ




## కడపలో పిసిసి చీఫ్ షర్మిల సభకు భారీ ఏర్పాట్లు





## అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్‌గా అభిషిక్త్ కిషోర్

### - నేడో, రేపో బాధ్యతలు స్వీకరణ

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్గా నేడో రేపు బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది. ఈయన కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ 2015 ఐఎఎస్ బ్యాచ్ తమిళనాడుకు చెందిన ఈయన గవర్నమెంట్ ఫైనాన్స్ శాఖలో జాయింట్ సెక్రటరీగా పనిచేసిన అభిశిక్త్ కిషోర్ ప్రస్తుతం ఈయనకు బదిలీపై అన్నమయ్యజిల్లా నూతన కలెక్టర్గా సిఎస్ డా కెఎస్ జవహర్ రెడ్డి నియామకం ఉత్తర్వులు జారీ చేశారు.

## భూ అక్రమాలపై ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమేనా..

### -మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి



**రామాపురం మేజర్ న్యూస్:** భూ అక్రమాలపై ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమేనా అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం తన స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి నేను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఆత్మబంధువునని అని చెప్పుకుంటూ అధికారులను భయభ్రాంతులకు గురిచేసి గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులను తన చెప్పుచేతల్లో పెట్టుకొని వారిపై తీవ్రఒత్తిడి చేస్తూ భూఅక్రమాలకు పాల్పడి మరియు డాటర్ లాండ్ భూములలో కమీషన్‌కు పాలపడ్డ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి బహిరంగ విచారణకు సిద్ధమైతే తను సిద్ధంగా ఉన్నానని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అభివృద్ధి అనే ముసుగులో తెలుగుదేశం నాయకులుపై తిరిగి ఆరోపణ చేయడం సబబు కాదన్నారు అధికారంలో ఉన్నప్పుడు ఏప్రజా ప్రతినిధైనా వచ్చిన ఆరోపణలపై ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు, రాయచోటి చుట్టు పక్కల ఉన్న ప్రభుత్వ భూములను బినామీల పేర్లతో కబ్జాలుచేసి కోట్లు రూపాయలు కూడపెట్టిన ఘనత శ్రీకాంత్‌దే అని అన్నారు, కలెక్టర్ కార్యాలయానికి కేటాయించిన ప్రభుత్వ భూమిని తన సమీప బంధువుల పేరుతో పక్క జిల్లా రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ అధికారులపై ఒత్తిడి తెచ్చి మిగతా 2లో

## రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిన ఘనత జగన్‌ది

### -కడప జిల్లాలో టిడిపి విజయానికి కృషి చేస్తా

### -మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డి

**కడప బ్యూరో మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాను అని ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని అడిగిన జగన్ రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాడు అని కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డి అన్నారు, శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరిన వీరశివారెడ్డి, కడప నగరంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులు రెడ్డి, ప్రొద్దుటూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఉక్కు ప్రవీణ్ కుమార్ రెడ్డి లతో కలిసి ఆదివారం విలేకరుల సమావేశంలో వీర శివారెడ్డి మిగతా 2లో



## ప్రజా సమస్యల పరిష్కారానికి అనునిత్యం పాటుపడతాను

### - ఎంపీ అవినాష్ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల కోసం అనునిత్యం అలుపెరగని పోరాటంగా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సత్వరమే పరిష్కామార్గానికి కృషి చేయడం జరుగుతుందని ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వైయస్ అవినాష్ రెడ్డి ఇంటి ఆవరణంలో ప్రజల పలు సమస్యలు ఎంపీ అవినాష్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లగా వాటిని పరిశీలించి సంబంధిత అధికారులకు సిఫారసు చేసి, మరికొన్నింటిని సత్వరమే పరిష్క మార్గం అందించే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మిగతా 2లో



సూర్య
www.suryaa.com
సోమవారం
29 జనవరి 2024

## ఎన్నికల నాటికి వైసిపి ఖాళీ అవుతుంది

**-కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాధవి రెడ్డి..**



**కడప బ్యూరో మేజర్ న్యూస్:**మన రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల కురుక్షేత్రంలో టిడిపి జనసేన గెలుపు ఖాయం అని కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రెడ్డప్ప గారి మాధవి రెడ్డి అన్నారు, కడప టిడిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాధవి రెడ్డి మాట్లాడుతూ జగన్ రెడ్డిని ఇంటికి సాగానంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు, జగన్ అర్జునుడు కాదు, దుర్జనుడు రాష్ట్రంలో విధ్వంసం, కూల్చుడాలు, దాడులు, ప్రతి పక్షాలపై అక్రమ కేసులతో వేధిస్తూ జగన్ తనకు తాను అర్జుడనుడితో పోల్చుకోవడం సిగ్గుచేటు అన్నారు, వైసీపీ దురాగతాలకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైంది అని తెలిపారు, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైకాపాను బంగాళాఖాతంలో కలిపేందుకు రైతులు, యువత, ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారన్నారు, ఎన్నికల తర్వాత వైకాపా కనుమరుగు కావడం తథ్యం అని పేర్కొన్నారు, ఎన్నికల కురుక్షేత్రంలో టిడిపి -జనసేన గెలుపు ఖాయం అని అన్నారు, వైకాపా విధ్వంసకర పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది, వైకాపా అసమర్ధ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరు కుపోయింది, జగన్ నియోజకవర్గాలకు అభ్యర్థులను మార్చుతుంటే అభ్యర్థులు మాత్రం ఆ పార్టీ ని వీడుతున్నారు అన్నారు, ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు, నలుగురు ఎంపీలు జగన్ కు గుడ్ బై చెప్పారు అని తెలిపారు, ఎన్నికల నాటికి వైకాపా ఖాళీ అవుతుంది, తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయం రాష్ట్రం మళ్లీ బాగుపడుతుంది అన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడపలో పిసిసి చీఫ్ షర్మిల సభకు భారీ ఏర్పాట్లు



**రాయచోటి, మేజర్ న్యూస్:** ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలుగా పదవి బాధ్యతలు చేపట్టి తొలిసారిగా ఉమ్మడి కడపజిల్లాలో సోమవారం పర్యటించనున్నారు. దీంతో షర్మిలను ఆహ్వానిం చేందుకు ఆ పార్టీ నేతలు మాజీ రాజ్యసభ సభ్యులు, పిసిసి రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్. తులసిరెడ్డి, జిల్లా డి.సి.సి. అధ్యక్షుడు గునికుంట్ల శ్రీరాములు, డిసిసి మాజీ అధ్యక్షుడు షేక్ నజీర్ అహ్మద్, డీసీసీ మహిళా అధ్యక్షురాలు సుజాత రెడ్డి, ఉమ్మడి కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాజుల భాస్కర్, రాష్ట్ర మైనార్టీ వైస్‌చైర్మన్ మహమ్మద్ రఫీక్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరిఫుల్లా, కార్యకర్తలు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను రాయచోటి బైపాస్ రోడ్డులోని జయరాజ్ గార్డెన్‌నీ శనివారం తులసి రెడ్డి సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. కాగా కాంగ్రెస్ రాష్ట్ర పగ్గాలు చేపట్టిన తర్వాత షర్మిల దూకుడు ప్రదర్శిస్తు వరుస కార్యక్రమాలు చేపడుతు, ఇటు పార్టీశ్రేణులను, అటుకార్యకర్తలును, అభిమానులను ఆకర్షిస్తున్నారు.పార్టీ నేతలను ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు.అందులోభాగంగానే వరుస పర్యటనలు చేస్తున్నారు. తొలిసారిగా సోమవారం కడప జిల్లాలో పర్యటించనున్నారు. ఆ జిల్లా నేతలు, శ్రేణులతో భేటీ అయి ఎన్నికలపై దిశానిర్దేశం చేయ నున్నారు. ఇప్పటికే పలు జిల్లాలో పర్యటించిన ఆమె అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, సూచించి నట్లు,వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలవాలని పార్టీ శ్రేణులను ఆదేశిస్తున్నట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, బషీర్ అహ్మద్ బేక్, అమీర్ భాష, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి పొంగుబాలు కార్యక్రమానికి హాజరైన ముక్కా పంతగాని

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలంలోని పిరవాడ్ల పల్లి కమ్మపల్లి చెందిన చాపలమడుగు ఈశ్వరయ్య నాయుడు, ఊరి పెద్దలు ఆహ్వానం మేరకు గంగమ్మ పొంగుబాళ్ళు కార్యక్రమానికి, వారి అబిమాన నాయకులు, తెలుగు దేశం పార్టీ నాయకులు ముక్కా రూపనంద రెడ్డి, టిడిపి నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ హాజరయ్యారు.వారికి శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్, సూర్య ప్రకాష్ నాయుడు , వేణుగోపాల్ రెడ్డి , రమణ గారు, వాసుదేవ రెడ్డి , దళిత నాయకులు కూని చంద్రయ్య, దినేష్ నాయుడు, హరి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జగన్ పాలనలో సంక్షేమం మేడిపండు చందం : నర్రెడ్డి తులసిరెడ్డి

**(మొదటి పేజీ తరువాయి)**జిల్లాల కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఏపిసిసి ఛీఫ్ షర్మిల ముఖ్య అతిథిగా హాజరవుతారు. అలాగే డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, రఘువీరారెడ్డి, రుద్రరాజు, పల్లంరాజు, కొప్పులరాజు, జేడీశీలం, శ్రీరాములు, అల్లాబకష్, విష్ణుప్రీతంరెడ్డి తదితర సీనియర్ నేతలు పాల్గొననున్నారు. అనంతపురం నుంచి ఆదివారం రాత్రికి షర్మిల ఇడుపులపాయ ఎస్టేట్ కు చేరుకుంటారు. సోమవారం వేంపల్లె, పెండ్లిమర్రి మీదుగా కడపకు చేరుకుంటారు. సమీక్షా సమావేశం తర్వాత మైదుకూరు మీదుగా కర్నూలుకు చేరుకుంటారు.

## రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిన ఘనత జగన్‌ది

**(మొదటి పేజీ తరువాయి)**మాట్లాడుతూ మన రాష్ట్రం ఎంత అధ్వాన్న స్థితిలో ఉందొ అందరికి తెలుసు, ఒక్క ఛాన్స్ అని జగన్ రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచాడు అన్నారు, ఏపీని 30 ఏళ్ల అభివృద్ధి ని వెనక్కి తీసుకెళ్లిన ఘనత జగన్ రెడ్డిది అన్నారు, జగన్ సిఎం అయినప్పటి నుంచి దోచుకో దాచుకో అన్నవిధంగా ఉంది, రాష్ట్రంలో మధ్య నిషేధం అని చెప్పి జె బ్రాండ్ మద్యం తెచ్చిన ఘనత జగన్ ది అన్నారు, 50 ఏళ్ల రాజకీయ జీవితం లో ఇలాంటి ముఖ్యమంత్రి ని చూడలేదు అన్నారు, దివంగత నేత వైఎస్సార్ ఒక్క క్వాలిటీ కూడా జగన్ కు లేదు అని తెలిపారు, ప్రొద్దుటూరు లో ప్రవీణ్ కుమార్ రెడ్డి కి టికెట్ ఇచ్చారు, ప్రొద్దుటూరు లో ప్రవీణ్ కుమార్ రెడ్డిని, కడప లో మాధవి రెడ్డి గెలుపుకు కృషి చేస్తా అన్నారు, కమలాపురం లో అధినేత చంద్రబాబు నిర్ణయం మేరకు పనిచేస్తాం అని పేర్కొన్నారు, కడప జిల్లాలో టీడీపీ విజయానికి కృషి చేస్తా ప్రవీణ్ ను గెలిపించుకుని రావాలని చంద్రబాబు చెప్పారు అని అన్నారు, జిల్లాలో జగన్ రాక్షస పరిపాలన కు చరమ గీతం పాడే రోజులు దగ్గర పడ్డాయి, కమలాపురం టికెట్ వచ్చినా రాకపోయినా పార్టీ కోసం పనిచేస్తాం అని తెలిపారు, జగన్, షర్మిల కు సమాధానం చెప్పలేకున్నాడు, షర్మిల దెబ్బకు జగన్ తాడేపల్లిగూడెంలో దుప్పటి కప్పుకున్నాడు అని అన్నారు, షర్మిల జగన్ కు కలకత్తా కాళీ మాత ల అయ్యి సర్వనాశనం చేస్తుందన్నారు, తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బహిరంగ చర్చకు సిద్ధమేనా

**(మొదటి పేజీ తరువాయి)**రిజిస్టర్ చేపించిన ఘనత స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి చెందుతుంది అని అన్నారు. రిజిస్టర్ చేయించాడని పత్రికలో రావడంతో తనకేం సంబంధం లేదని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై కేసు నమోదు చేస్తామని అట్టివారిని ఉపేక్షించమని పెద్దపెద్ద డైలాగులు చెప్పి కంటి తుడుపుచర్యగా కేసు నమోదు చేయించి కనీసం జైలు కూడా పోకుండా కాపాడిన వ్యక్తి శ్రీకాంత్ రెడ్డినని అని అన్నారు. 100 కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఆయన బంధువు తన ఇంటి పక్కన ఉండే దిన్నెపాడు గ్రామంలో బిసి కులానికి చెందిన మహిళ సర్పంచ్ ని నిలబెట్టి ఆ సర్పంచ్‌కు ఆ గ్రామానికి ఎమ్మెల్యే బినామీ కబ్జాదారుడుని ఆగ్రామ ఇన్చార్జిగా పెట్టడం నిజమా, కాదా చెప్పాలన్నారు, అలాంటి వ్యక్తులును కాపాడుకుంటూ తను ఏమిచేయలేదని తనంత హరిశ్చంద్రుడు ఎవరూ లేరనీ గొప్పలు చెప్పడం తగదన్నారు, నీ భూ అక్రమాలపైన నేను బహిరంగంగా చర్చకు సిద్దం అని అన్నారు, ఇకనుంచి శ్రీకాంత్ రెడ్డి చేసిన భూ కబ్జాలు మరియు డాట్ లాండ్ ఫైలు పైన కమిషన్ వ్యవహారం రోజులువారిగా నియోజకవర్గ ప్రజలకు తెలియజేస్తానన్నారు, ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ నాయుకులు మాజీ జెడ్పీటీసీ నాగ సుబ్బరెడ్డి, ,రామంజనేయ రెడ్డి,కనపర్తి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనునిత్యం పాటుపడతాను

**(మొదటి పేజీ తరువాయి)**ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అర్హత కలిగిన వారికి అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలే రానున్న రోజుల్లో మళ్లీ మరోసారి ముఖ్యమంత్రిగా నిలబెడతాయని, ప్రతి ఒక్క కార్యకర్త జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో పాడ ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కోడి రమణ, కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్ సంబంధిత అధికారులు ,వైకాపా పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



## రైలు ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందిస్తాం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: నంద్యాల నుండి కడపకు వెళ్లే డెమో రైలును రేణిగుంట వరకు పొడిగించటానికి కృషి చేసిన కడప ఎంపి అవినాష్ రెడ్డికి, డివిజనల్ రైల్వే సభ్యుడు వై.షమీర్ బాషాకి కడప జిల్లా ప్రజల తరపునుండి కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం వై.షమీర్ బాషను శాల్వతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. రైల్వే ప్రయాణీకులకు మేరుగైన సౌకార్యాల కోరకు ఇంకా శ్రమిస్తానని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగన్ యూత్ ఐకాన్ సభ్యులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లును పరిశీలించిన మండల ఉపాధ్యక్షులు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని రాఘవరాజుపురం పంచాయతీ సీసీ రోడ్డులను ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి పరిశీలించారు. రోడ్లు మీద మట్టిని, చెత్తాచెదారాన్ని జెసిపి సహాయంతో ప్రక్కకు తొలగించారు. నాసిరకం రోడ్లు ఉన్నాయని ఊరూరా తిరుగుతూ, వారి సమస్యలను తెలుసుకున్నారు.ఆ సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కె రమణారెడ్డి, దొంతిరెడ్డి రాజారెడ్డి వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**రామాపురం మేజర్ న్యూస్ :** కర్నూలు-చిత్తూరు40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం కొత్త రోడ్డు నారాయణపురం పోలీస్ చెక్ పోస్ట్ వద్ద ఆదివారం సాయంత్రం వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ ఎవరైనా వాహన డ్రైవర్లు మందు తాగి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని లక్కిరెడ్డిపల్లి సీఐ గంగాధర్ బాబు. రామాపురం ఎస్ఐ బిఎల్ ప్రసాద్ రెడ్డిలు అన్నారు. వాహనాల తనిఖీల్లో భాగంగా డ్రైవర్ లైసెన్సు .వాహనాల పర్మిట్లు తనిఖీ చేశారు. వాహనాలలో మద్యం రవాణా చేస్తున్నారా అనే దానిపై పూర్తి నిఘ తో తనిఖీలు చేశారు. డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారా దానిపై ఆరా తీశారు. వాహనాలు నడిపేట ప్పుడు డ్రైవర్లు మందు సేవించరా దన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## ఘనంగా వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ కార్యాలయం ప్రారంభం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** వాల్మీకుల అభ్యున్నతి,శ్రేయస్సుకు అవిరాళ కృషి చేస్తున్నట్లు వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు.ఆదివారం అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం పి అండ్ టి కాలనీ ఎక్స్టెన్షన్,శ్రీరామ్ నగర్ కాలనీ నందు వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న వాల్మీకుల స్థితిగతులు మారడం లేదన్నారు.ముఖ్యంగా వాల్మీకి/బోయలకు ఎస్టీ పునరుద్ధరణ బిల్లు అంశంలో తీవ్ర జాప్యం జరుగుతుండడం బాధాకరమన్నారు.వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.ఇక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాల్మీకి సోదరుల కుల గుర్తింపు ధృవపత్రాలు మా కార్యాలయం నుండి ఉచితంగా పొందవచ్చునన్నారు.అదేవిధంగా వాల్మీకులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన కార్యాలయంకు వచ్చి సంఘం నాయకులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు.ఇకపోతే నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన వాల్మీకి బంధుమిత్రులు,ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమానికి ఉపాధ్యక్షులు సద్దల జయసింహ,మదనపల్లి టౌన్ అధ్యక్షుడు వరుసల మంజునాథ్,వైఎస్సార్ కాలనీ అధ్యక్షుడు భగ్గిరి దేవా,24వ వార్డు అధ్యక్షుడు కంచర్ల నరసింహులు,బొంత సోమశేఖర్,సాకే శ్రీనివాసులు,బొంత రామకృష్ణ,అరవ నిర్మలమ్మ మరియు పెద్ద సంఖ్యలో వాల్మీకులు పాల్గొన్నారు.

## షర్మిలమ్మ సభకు విజయవంతం చేయండి

### -అన్నమయ్య డీసీసీ ఉపాధ్యక్షురాలు ఆఫ్రిన్



**రాయచోటి, మేజర్ న్యూస్:** ఉమ్మడి అన్నమయ్య, కడప జిల్లా లో ఈనెల 29న బైపాస్ రోడ్డుపక్కన ఉన్న జయరాజ్ గాల్డెన్ లో జరిగే పిసిసి చీఫ్ వైయస్ షర్మిలమ్మ కాంగ్రెస్ సమావేశాన్ని విజయ వంతం చేయాలని అన్నమయ్య డిసిసి ఉపాధ్యక్షురాలు ఆఫ్రీన్ తెలిపారు.ఆదివారం పట్టణంలోని డిసిసి కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడుతూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు గా వైయస్ షర్మిలమ్మ పదవి బాధ్యతలు చేపట్టి తొలిసారిగా ఉమ్మడి అన్నమయ్య, కడప జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మొదటి సమావేశానికి హాజరవుతున్న ఆమెకు అన్నమయ్య జిల్లా తరపున ఘనంగా స్వాగతం పలకాలని ఆమె కోరారు.దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి, ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి , రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించడానికి ఏపీ కాంగ్రెస్ పార్టీ పగ్గాలను చేపట్టడం మాకెంతో ఆనందంగా, సంతోషంగా ఉందని ఆమె చెప్పారు.ఇక రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు.

## ప్రశ్నించినందుకు.. పెన్షన్ నిలుపుదల...?



**ములకలచెరువు,మేజర్ న్యూస్:** పెద్దతిప్పసముద్రం మండలం పట్టెంవాండ్లపల్లి పంచాయతి, మొరుసుపల్లికి చెందిన పెద్దపాల్యం రామయ్యకు గ్రామ వాలంటరీ పింఛన్ నిలుపుదల చేయడంతో ఈ విషయాన్ని ఆ గ్రామ టీడిపి నాయకులు టీడీపీ నియోజకవర్గ నాయకుడు దాసరిపల్లి జయచంద్ర రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన జయచంద్రరెడ్డి నెలవారీగా 3000రూపాయలు పింఛన్ అందజేస్తానని భరోసా ఇచ్చారు. ఆదివారం జయచంద్ర రెడ్డి రామయ్యకు పెన్షన్ అందజేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా తమ గ్రామంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే దృష్టి తీసుకువెళ్ళడం జరిగింది. దీంతో ఆ గ్రామ వాలంటరీ రామయ్య పింఛను నిలుపుదల చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి న్యాయం జరిగేలా చూడాలని రామయ్య విలేకరుల ఎదుట వేడుకున్నాడు. ఈ కార్యక్రమంలో నాయకులు మోరుసుపల్లి కృష్ణ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, రామచంద్ర, రమేష్ రెడ్డి, అంజి, ఆంజనేయులు, హరీష్, రాజారెడ్డి, నవీన్, పట్టా చంద్రమోహన్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు పార్కుకు అగంతకుల నిప్పు

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం జంజరపెంట పంచాయితీ పరిధిలోని పెద్దేరు ప్రాజెక్టు పరిధిలోని పార్కు కొందరు గుర్తు తెలియని అగంతకులు నిప్పు పెట్టారు. గత రెండేళ్ల క్రితం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆదేశాల మేరకు అడివిలా తయారైన పార్కును



సుమారు 50 లక్షల ఖర్చుతో ఉపాధిహామీ అధికార యంత్రాంగంతో బాటు కొందరి దాతలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో అందమైన పార్కుగా తయారుచేయడం జరిగింది. నాటినుండి పెద్దేరు ప్రాజెక్టు రాష్ట్రంలోనే ఓ ప్రముఖ పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుంది. పెద్దేరు ప్రాజెక్టు సందర్శనకు నిత్యం వందలాదిమంది పర్యాటకులు వచ్చి అందమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించేవారు. ఇలాంటి పార్కుకు కొందరు అగంతకులు నిప్పు పెట్టడంతో పలు పచ్చటి పూల రకాల మొక్కలు, పార్కులో ఏర్పాటుచేసిన డ్రిప్ పరికరాలు కాలిపోయాయి. ఎంతో ఉన్నత ఆశయంతో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, ఉపాధి హామీ ఎపిడి మధుబాబు,స్థానిక సర్పంచ్ చెన్న రాయుడు, స్థానిక ప్రజల ఆశలసౌధం కాలిపోవడంపై ప్రజలు విమర్శిస్తున్నారు.

# అనాధ పిల్లలకు కేటాయించిన స్థలం ఆక్రమించడం అన్యాయం

### - బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు ఆగ్రహం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అనాధ పిల్లలకు కేటాయించిన స్థలం ఆక్రమించడం అన్యాయమని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు ఆగ్రహం వ్యక్తం చేశారు.పట్టణంలోని చైతన్య ఆశ్రమానికి కేటాయించిన స్థలం కబ్జాకు గురికావాడంతో చిన్నారులు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు.మూడవ రోజైన ఆదివారం ఈ కార్యక్రమానికి హాజరైన బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు మాట్లాడుతూ వీలైనంత రెవెన్యూ అధికారులు,సిబ్బంది వాస్తవాలను మదనపల్లె ప్రజలకు తెలియజేసి భూ ఆక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.అనాధ పిల్లలకు గతంలో పామయ్యగారి పల్లి వద్ద 2015వ సంవత్సరం సీఎం ఫేషి నుంచి లెటర్ రావడంతో ఒక ఎకరా స్థలాన్ని కేటాయించి,ఈ స్థలానికి రికార్డ్ డెవలప్ చేసి,హ్యాండ్ ఓవర్ చేసే క్రమంలో జగనన్న ఇండ్లకు స్థలం తక్కువ ఉందని తిరిగి మళ్లీ తీసుకుని ఆశ్రమానికి వేరొక చోట ఇస్తామని చెప్పి ఇంతవరకు కాలయాపన చేసి చివరకు ఒక సర్వే జరిగి ఈ స్థలాన్ని మీకు ఇస్తామని చెబితే,ఆ స్థలాన్ని కూడా కబ్జా చేసి దౌర్జన్యానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.ఆ స్థలాన్ని ఆశ్రమానికే కేటాయించాలని అధికారులకు విన్నవిస్తున్నామని,లేని యెడల ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.చైతన్య సర్వీస్ సొసైటీ వారికి కేటాయించిన భూమిని అధికారికంగా అప్పజెప్పాలని రాబోయే రోజుల్లో అన్ని విధాలుగా వారికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బహుజన సేన రాష్ట్ర కార్యదర్శి కొండుపల్లి ఆనంద్,ఆటో యూనియన్ నాయకులు రాఘవేంద్ర యాదవ్,చైతన్య సర్వీస్ సొసైటీ ఎండి కృష్ణ చైతన్య,బహుజన సేన బీసీ కార్యదర్శి జయశంకర్,బహుజన సేన అన్నమయ్య జిల్లా నాయకులు శివరాం,సెక్రెటరీ రూపక్ నాయక్,ఎస్టీ కార్యదర్శి నవీన్ నాయక్,టౌన్ నాయకులు వెంకీ,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా అమ్ము తున్న వ్యక్తులు అరెస్ట్



**కలికిరి మేజర్ న్యూస్ :** కలికిరి పట్టణములో నాటు సారాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఏఎస్ఐ మధుసూదనాచారి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వాయల్పాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ ఆదేశాలపై కలికిరి ఏఎస్ఐ.మధుసూదనాచారి, హెడ్-కానిస్టేబుల్ కొండప్పలు ఆదివారము ఉదయము కలికిరి పట్టణములో నాటు సారాయి అమ్మకాలపై విస్తృత తనిఖీలు చేపట్టి, ప్రజలకు సారా అమ్ముతుండగా పాత బస్టాండులో తులసిని, ఇందిరమ్మ కాలనీలో గంగాధర్ లను అరెస్టు చేసి, వారి వద్ద నుండి సుమారు 15 లీటర్ల నాటు సారాయిని స్వాదీనము చేసుకొని, కేసులు నమోదు చేసి, ఇరువురు నిందితులను రిమాండుకు తరలించినట్లు ఏఎస్ఐ.మధుసూదనాచారి తెలిపారు. ఈ కార్యక్రమం లో తమ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మనోహర, రాజేంద్ర, కానిస్టేబుళ్ళు వెంకటశిద్దులు, జిలానీ, దినేష్, మహిళా పోలీసులు గాయత్రి, సరస్వతిలు పాల్గొన్నారు. ఈ సందర్భముగా వాయల్పాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ కలికిరి మండలములో నాటు సారాయి అమ్మేవారిని ఎటువంటి పరిస్థితులలో ఉపేక్షించేది లేదని, వారు స్వచ్ఛందముగా నాటు సారాయి అమ్మకాలు వెంటనే నిలిపివేయాలని, లేని యెడల వారిని అరెస్టు చేసి, జైలుకు పంపుతామని హెచ్చరించినారు.

## రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురికి తీవ్ర గాయాలు

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** బి. కొత్తకోట, పెద్దమండెం మండలాలలో ఆదివారం వేరువేరుగా జరిగిన మూడు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.. పోలీసుల కథనం మేరకు.. పెద్దమండెం మండలం గురివి రెడ్డి గారి పల్లెకు చెందిన షహేన్షా, అతని స్నేహితుడు నజీర్ సొంత పని మీద బైకులు కల్చర్లకు వెళుతుండగా మార్గమధ్యంలోని తాటి తుప్ప వద్ద కలిచర్ల కు చెందిన టోపీకి సాహెబ్ బైకు ఎదురెదురు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గురిని మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం టోపిక్ సాహెబ్ పరిస్థితి విషమించడంతో తిరుపతికి రిఫర్ చేశారు. అలాగే బి కొత్తకోట మండలంలో జరిగిన రెండు వేరువేరు ప్రమాదాలలో ములకలచెరువు మండలం బురకాయల కోటలో వంట పని చేయడానికి చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం, పెద్దారకుంటకు చెందిన శివరామకృష్ణ, హర్షవర్ధన్ లు వెళ్లారు. అక్కడ పని పూర్తికాగానే తిరిగి స్వగ్రామానికి వెళ్లేందుకు బైకులో వస్తుండగా మార్గమధ్యంలోని బి కొత్తకోట మండలం గోల్లతోపు వద్ద ములకలచెరువు మండలం పెద్ద అంగడి వారి పల్లి కు చెందిన సతీష్ బైకు ఎదురెదురు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గురిని 108 లో మదనపల్లికి తరలించగా, ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు వారికి మెరుగైన వైద్యం అందించి సతీష్ పరిస్థితి విషమించడంతో తిరుపతికి రిఫర్ చేశారు. బి కొత్తకోట బస్టాండ్ వద్ద జరిగిన మరో సంఘటనలో పెద్ద తిప్ప సముద్రం మండలం రంగసముద్రం పంచాయతీ కాయలవాండ్లపల్లి కు చెందిన లక్ష్మమ్మ 70 బి కొత్తకోట బస్టాండ్ వద్ద రోడ్డు పక్కన నిలబడి ఉండక కారు ఢీకొని తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకుంది. బాధితురాలని స్థానికులు 108 లో మదనపల్లికి తరలించగా ఆమె పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు. పై మూడు గంటలపై పి కొత్తకోట పెద్దమండెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





## తేనెటీగల దాడిలో ముగ్గురికి గాయాలు

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** పశువుల కాపరులుగా వెళ్లిన వారిపై తేనె తీగలు దాడి చేసిన సంఘటన ఆదివారం మదనపల్లి మండలంలో జరిగింది. బాధితుల కథనం మేరకు.. మండలంలోని టేకులపాలెం కు చెందిన భాను ప్రసాద్, చిన్న, రెడ్డప్ప, చిన్న రెడ్డప్ప మరి కొంతమంది రోజు మాదిరిగానే ఆదివారం కూడా ఊరికి సమీపంలోని అడవికి పశువులను కాసేందుకు వెళ్లారు. సాయంత్రం తేనెటీగలు ఒక్కసారిగా పశువుల కాపరులపై దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో బాదితులను కుటుంబికులు చికిత్స కోసం వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు వారికి మెరుగైన వైద్యం అందించడంతో కోరుకుంటున్నారు.

## మూలకు లలితకళాభిరామ పింఛము ఆత్మీయ పురస్కారం

### -రవీంద్రభారతిలో ఆచార్యములకు ఘనంగా సన్మానం




**దువ్వూరు, మేజర్ న్యూస్:** ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తెలుగు నాటకం-నాటక రంగానికి చేస్తున్న కృషికి లలితకళాభిరామ పింఛము (సాంస్కృతిక సేవాసంస్థ, ఆంధ్రప్రదేశ్-తెలంగాణ) ఆత్మీయ పురస్కారాన్ని అందజేశారు. జనవరి 28వ తేదీన ఆదివారం హైదరాబాదు రవీంద్ర భారతిలో లలితకళాభిరామ పింఛం వారు నిర్వహించిన 19వ వార్షికోత్సవ సభలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి ప్రసిద్ధ శిల్పకారుడు -కళారత్న- గొల్లపల్లి జయన్న మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తెలుగు నాటకరంగానికి ఆచార్య మూల మల్లికార్జు రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. కవిగా, రచయితగా, పరిశోధకుడిగా, నాటకకర్తగా, ప్రయోక్తగా, నటునిగా ఆయన విశిష్టతను సంపాదించుకున్నా రన్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన -నంది నాటకోత్సవాల్లో ఆయన రాసినరాయలసీమ నాటక వికాసానికి ఉత్తమ గ్రంథంగా నంది పురస్కారం లభించడం ముదావహం అని అన్నారు. బహుముఖీన ప్రజ్ఞ కలిగిన మల్లికార్జున రెడ్డి మా సంస్థ ద్వారా ఆత్మీయ పురస్కారాన్ని అందుకోవడం సంతోషదాయకం అన్నారు. పురస్కగ్రహీత మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వివిధ రంగాల్లో నిష్ణాతులైనవారిని గుర్తించి జీవిత సాఫల్య పురస్కారాలు, ఆత్మీయ పురస్కారాలను అందజేస్తున్న లలితకళాభిరామ పింఛము వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ప్రజ్ఞాభారతి అధ్యక్షులు పద్మశ్రీ డా. త్రిపురనేని హనుమాన్ చౌదరి, సభాధ్యక్షులు కళ్ళేపు సాగరరావు, విశిష్ట అతిథులు డా. యక్కలూరి శ్రీరాములు, అన్నమరాజు ప్రభాకరరావులు, గొల్లపల్లి దంపతులు జయన్న, మంజుల తదితరులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డిని ఘనంగా సన్మానించారు.

## రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన రైతులను ఆదుకోవాలని



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ సర్వేనెంబర్ 1185/1 లో ఎన్ హెచ్ 167-బి రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన రైతులు ఒక సంవత్సరం నుండి బద్వేల్ ఆర్డీవో కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగిపోయేటట్టు తిరిగిన న్యాయం చేయడం లేదని రైతులు వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ కు మూడు , నాలుగు పర్యాయాలు మొరపెట్టుకున్నా ఉపయోగం లేదంటున్నారు. బినామీలను సృష్టించి రైతుల నష్టపరిహారం కాజెయాలని చూసిన పోరుమామిళ్ల మండల సర్వేయర్ , రంగసముద్రం వీఆర్వో లను కాపాడుకుంటున్నారని అన్నారు. ఆర్డీవో స్వయంగా 6 నెలల కిందట భూముల దగ్గరికి వచ్చి ఎంక్వయిరీ చేసిన , వీఆర్వో ఎంక్వయిరీ అయిపోయినా ఇంతవరకు ఆర్డీవో జడ్జిమెంట్ ఇవ్వడం లేదని రైతుల ఆవేదన. పోరుమామిళ్ల తాసిల్దార్ ఆర్డీవో కు రిపోర్ట్ ఇచ్చిన రైతులకు న్యాయం చేయకుండా రెవిన్యూ సిబ్బందిని , బినామీలను కాపాడుతున్నారని అన్నారు. ఆర్డిఓ ను ఎన్నిసార్లు కలిసినను ఒక వారము, 2 రెండు రోజులు అంటూ ఇప్పుడు ఎలక్షన్ డ్యూటీలో బిజీగా ఉన్నాము అంటూ కాలయాపన చేస్తున్నారంటున్నారు. ఇప్పుడైనా సంబంధిత అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని రైతులు పప్పి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ముత్తముల మల్లికార్జున్ రెడ్డి, హుస్సేన్ , రంతు భాష తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

## నేడు కలెక్టరేట్లో "జగనన్నకు చెబుదాం - స్పందన" కార్యక్రమం

### -మండల, డివిజన్ స్థాయిలో పరిష్కారం దొరకని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే స్పందనకు రాగలరు

### - ఇంచార్జ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ నెల 29న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి "జగనన్నకు చెబుదాం - స్పందన" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా.. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే స్పందనకు రాగలరని తెలిపారు. అలాగే స్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు సోమవారం ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. స్పందనకు సంబంధించి ఎస్ఎల్ఎ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని ఇంచార్జ్ కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటా

### -ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి..



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి గడపగడపకు ఎమ్మెల్యే కార్యక్రమంలో నిత్యం ప్రజల్లోనే గడుపుతున్నాడు. గత నాలుగున్నర ఏళ్లుగా నియోజకవర్గంలోని 6 మండలాలలో పల్లెబాట కార్యక్రమం తో పాటు గడపగడపకు ఎమ్మెల్యే కార్యక్రమంలో నిత్యం పాల్గొంటూ ప్రతి గడపను సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడికక్కడే అధికారుల ద్వారా పరిష్కారానికి కృషి చేయడం ఆనవాయితీ. గత వారం రోజులుగా నియోజకవర్గంలోని మండలాల్లో గడపగడపకు కార్యక్రమాన్ని ముమ్మరం చేయడంతో పాటు రాత్రి పొద్దుపోయే వరకు పలువురు కార్యకర్తలు సమస్యల పరిష్కారానికి వారి స్వగృహాలకు వెళ్లి పరిష్కరించి తంబళ్లపల్లెలోని తన స్వగృహానికి చేరుకునేవాడు. అయితే ఇంటి వద్ద కూడా నియోజకవర్గంలోని పలువురు తమ సమస్యల పరిష్కారం కోసం వేచి ఉన్న వారిని ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను పరిష్కరించి పంపడంలో బిజీబిజీగా గడుపుతున్నాడు. ఎమ్మెల్యే ఎక్కడ ఉన్నా సమస్యలు తీసుకువెళ్తే పరిష్కారమవుతాయని స్థానిక ప్రజలు గట్టి నమ్మకంతో ఏకంగా ఇంటిని ఆశ్రయించడం విశేషం.

## అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ



**రాయచోటి, మేజర్ న్యూస్:** రాయచోటి నియోజకవర్గం చిన్నమండం మండలం దిగువగొట్టివీడు గ్రామ పంచాయతీ పరిధిలోని మంచింటివారిపల్లెలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ కార్యక్రమానికి మంచింటి ఆంజనేయులు,ఆ గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సందర్భంగా ప్రసాద్ బాబుకు గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికి ఊరంతా వీధులలో మంగళహారతులతో స్వాగతం పలికారు,గజమాల వేసి శాలువా కప్పి సన్మానించారు. దిగువగొట్టివీడు గ్రామం అంటే మా కుటుంబానికి చాలా ఇష్టమైన గ్రామం మానాన్న మాజీ ఎమ్మెల్యే, ఎంపీ పాలకొండరాయుడు ఎప్పుడు చెబుతుంటారు,అటువంటి ఈ గ్రామంలో మంచింటి వారిపల్లె లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ చేయడానికి నన్ను ఆహ్వానించి ఈ భూమి పూజ కార్యక్రమం జరిపించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ విశ్వనాథ, ఎమ్మార్పీఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు బండకింద మనోహర్,మాజీ ఎంపీటీసీ ప్రతాప్ నాయుడు,హనుమంతు నాయుడు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొజ్జా వెంకటరమణ,కాంట్రాక్టర్ దేవగోపాల్ నాయుడు, నాగేశ్వర,పెంచలయ్య,రెడ్డప్ప, వెంకటేష్, రవీంద్రనాయుడు, మల్లికార్జున,వెంకటరమణ,సురేంద్ర నాయుడు,సుధాకర్,వాకా వాసు,మన్నేరు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## 'సీతారామయ్య'తోనే సీమ పర్యాటకానికి జీవం



**కడప బ్యూరో మేజర్ న్యూస్:** సిద్దవటం సీతారామయ్య కృషితోనే రాయలసీమలో ప్రధానంగా వైఎస్సార్ జిల్లాలో పర్యాటకానికి జీవం లభించిందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మధుర స్మృతులు పేరిట ఆయన సంస్మరణ సభను ఆదివారం స్థానిక ఐఎంఏ హాలులో ఇంటాక్, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ఉమ్మడి ఆధ్వర్యంలో నిర్వహించారు. సీతారామయ్య సహచరుడు, ఇంటాక్ పూర్వ కన్వీనర్ మలిశెట్టి జానకిరాం, సీతారామయ్య కుమారులు శేషు కుమార్, రాజశేఖర్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పై సంస్థల ప్రతినిధులతో కలిసి తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాల అలంకరించి పుష్పాభిషేకం చేశారు. ఇంటాక్ జిల్లా కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి ఈ సందర్బంగా మాట్లాడుతూ పర్యాటకరంగం, ఇంటాక్, వైఎస్సార్ జిల్లా అన్నా సీతారామయ్యకు ఎంతో ఇష్టమన్నారు. ఇంటాక్ కన్వీనర్గా సంవత్సరం క్రితం తనకు ఆయనే బాధ్యతలు అప్పజెప్పడం తన జీవితంలో పెద్ద మలుపుగా భావిస్తున్నామన్నారు. లయన్స్ జిల్లా అధ్యక్షులు పోతుల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ సీతారామయ్య ఆంగ్ల విద్య బోధనతోనే నేడు ప్రపంచమంతటా ఆయన శిష్యులు మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్సీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ తనను ఇంటాక్లోకి తీసుకున్న తర్వాతే తనకు ఈ రంగంపై మక్కువ ఏర్పడి కృషి చేయగలిగామన్నారు. ఆయన కుమారుడు శేషు కుమార్, రాజశేఖర్లు మాట్లాడుతూ తమ తండ్రికి నిజమైన వారసులు ఈ సంస్థల సభ్యులేనని, ఇంత గొప్ప కార్యక్రమం ఏర్పాటు చేసి నివాళులర్పిస్తున్నందుకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ విద్యకుగల విలువను చెప్పిన మాట వారిలో సీతారామయ్య మొదటిస్థానంలో ఉంటారన్నారు. ఈ సందర్బంగా రాయలసీమ సంస్థ ప్యాట్రన్ పద్మప్రియ చంద్రారెడ్డి, ఎస్ఎండీ బాష ఆధ్వర్యంలో సీతారామయ్యపై రూపొందించిన వీడియో ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. కొండూరు జనార్ధన రాజు ఆధ్వర్యంలో సహచరులు మలిశెట్టి జానకిరాం, డాక్టర్ మహబూబ్పీర్, సవేరా వెంకటయ్యలను ఘనంగా సత్కరించారు. వారు సీతారామయ్యతో తమకుగల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు బాలగొండ గంగాధర్, డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి, లయన్ గౌరీశంకర్, ఇంటాక్ కో కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి, ఆశారేఖ ఫౌండేషన్ చైర్ పర్సన్ నాగవేణి, లెక్కల కొండారెడ్డి, పల్లేటి లక్ష్మీకులశేఖర్, ఆచార్య రమ్యజ్యోతి, బోగాల కొండారెడ్డి, లయన్ రమేష్, కూన ఈశ్వర్ రెడ్డి, ఎస్.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలపై త్వరలో చర్చ

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రైతాంగ సమస్యలపై త్వరలో చర్చ నిర్వహిస్తామని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక గీతాశ్రమం లోని శారద జూనియర్ కళాశాలలో రైతు సేవా సమితి, న్యాయ విద్యార్థి యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన రాయలసీమ సమగ్రాభివృద్ధి-రాజకీయ పార్టీల తీరు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రైతు సమస్యల మీద పోరాడవలసిన అవసరం అందరి మీద వుందని, తొందర్లోనే రాజుపాలెం రైతులతో కలిసి సుమారు 1000 మంది రైతులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి రైతులలో రైతు సమస్యల మీద ఒక అవగాహన కల్పిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు వక్తలు బొజ్జా దశరథరామి రెడ్డి, రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఎ.వి రమణ, రైతు సేవా సమితి ప్రొద్దుటూరు నియోజక వర్గ అధ్యక్షులు ఆవుల రఘురాముడు, న్యాయ విద్యార్థి యూనియన్ గంజికుంట నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు సాంస్కృతి, ఆచారాలను పరిరక్షించండి

ఘనంగా బద్దెన కవిరాజు విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం

విద్యార్థులకు చదువుతోపాటు సాహిత్య విద్య ,ఆధ్యాత్మిక విద్యను నేర్పించండి

హంస అవార్డు గ్రహీత ప్రముఖ అవధాన కవి డాక్టర్ నరాల రామారెడ్డి



**కలసపాడు మేజర్ న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సుమతీ శతక కర్త మరియు కవిరాజు అయినటువంటి బద్దెన విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు హంస అవార్డు గ్రహీత మరియు ప్రముఖ అవగాహన కవి డాక్టర్ నరాల రామారెడ్డి మాట్లాడుతూ నాటి కాకతీయుల సామ్రాజ్యంలో సామంత రాజుగా కవిగా ఉంటూ సుమతి శతకాన్ని మరియు "నీతి శాస్త్ర ముక్తావళి" గ్రంథాల ద్వారా సరళంగా సులువుగా సూటిగా సరసంగా ఉండే పద్యాలను నాటి నుంచి నేటి వరకు పామరులకు సైతం ఆయన రాసిన గ్రంథాలు నేటి సమాజానికి ఒక నైతిక విలువలు పెంపొందించి దిశగా ఎంతగానో ఉన్నాయని కొనియాడారు.అదేవిధంగా డిప్యూటీ కలెక్టర్ పి. ధర్మచంద్రారెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులకు చదువుతోపాటు సాహిత్య విద్య మరియు ఆధ్యాత్మిక విద్యను జోడించి నైతిక విలువలను పెంపొందించే దిశగా విద్యాబోధన ఉండాలన్నారు .అదేవిధంగా ఎక్కడ లేని విధంగా ఇలాంటి గొప్ప వ్యక్తుల విగ్రహ ఆవిష్కరణ జరగడం భావితరాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తుంది అన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి వై. రాఘవరెడ్డి మాట్లాడుతూ సుమతీ శతక కర్త కవిరాజు బద్దెన విగ్రహాన్ని ఒక ప్రభుత్వ పాఠశాలలో నెలకొల్పడం విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని సమాజంలో మరింత మంది కవులు మరియు సాహితీవేత్త తయారు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా కవులకు కళాకారులకు కాణాచి అని అన్నారు. అదేవిధంగా సమాజంలో ప్రజలు విద్యార్థులు సంగీతం సాహిత్యం ద్వారా నైతిక విలువలు పెంపొందించుకొని సమాజ పురోగతిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలన్నారు.బద్దెన కళాపీఠం అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి మాట్లాడుతూ బద్దెన కళాపీఠం స్థాపించి 27 సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాల ద్వారా ఈ సమాజానికి సంస్కృతి, సాంప్రదాయాలను కొనసాగించే కార్యక్రమాలను చేపట్టి బద్దెనకళాపీఠం బద్వేల్ పట్టణం లోని కాకుండా జిల్లా వ్యాప్తంగా ఆదర్శప్రాయంగా నిలవడంలో విశేష కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను, ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో యలమర్తి మధుసూధన డా"మూలె రామమునిరెడ్డి, స్థానిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి.వి సుబ్బారెడ్డి మండల విద్యాశాఖ అధికారి ప్రమీలమ్మ,బద్దెన కళాపీఠం ప్రధాన కార్యదర్శి బలపనూరు శంభు ప్రసాద్,ఉపాధ్యక్షులు సి.వి.నాగేశ్వరావు,వాకా రామయ్య వీ రాఘవరెడ్డి జీ.వీ.సుబ్బారెడ్డి కె.ఓబులేసు,మ్యాజిక్ ప్రసాద్.చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, కత్తి బ్రహ్మయ్య,గడి పుల్లం రాజు,బోవిల్ల సుబ్బారెడ్డి బి.మల్లికార్జున రావు చందనవాటర్ సుభాష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## మానవతా సేవా సంస్థ తరపున ఫ్రీజర్ బాక్స్ వితరణ





**కడప మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు మానవతా సేవా సంస్థ తరపున ఫ్రీజర్ బాక్స్ ను ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ విశ్రాంత అసిస్టెంట్ మేనేజర్ గోపిరెడ్డి శివశంకర్ రెడ్డి ఆదివారం అందజేశారు, పెద్ద ముడియం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఫ్రీజర్ బాక్స్ ను అందించారు, ఎంతో సహృదయంతో దాత ముందుకు వచ్చి ఫ్రీజర్ బాక్స్ అందించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ తెగులపల్లి సదాశివారెడ్డి శ్రీశైలం బోర్డు సభ్యులు జీ నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# వచ్చే ఎన్నికలలో టిడిపిని గెలిపించండి

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** వచ్చే ఎన్నికలలో టిడిపి పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బాబుకి షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. ఆదివారంపులివెందులలో బీటెక్ రవికి వెల్లువెత్తుతున్న ప్రజాబిమానం. పులివెందులలో ప్రజాపాలన రావాలి వైసీపీ కుటుంబ పాలన పోవాలి అనిపులివెందులలో అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్న పులివెందుల ప్రజానీకం బీటెక్ రవికి మంగళ హారతులు ఇచ్చి స్వాగతించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల మున్సిపాలిటీలో బంగారు కాలనీ మంగళ కాలని రాజారెడ్డి రెడ్డిలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ బీటెక్ రవితో అడుగేద్దాం కార్యక్రమంలో పాల్గొన్న బీటెక్ రవి వారి సతీమణి లతా రెడ్డి టీడీపీ -జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి పులివెందుల మున్సిపాలిటీపరిధిలోని అ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూస్థానికప్రజలకు వివరిం చడంజరిగింది. ఈకార్యక్రమంలో బ్రాహ్మణపల్లి వెంకట్రామిరెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, కొరియర్ ప్రసాద్, కాసిం, మండల ఇంచార్జిలు ,పులివెందుల మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## మార్షల్ ఆర్ట్సతో ఉజ్వల భవిష్యత్తు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** మార్షల్ ఆర్ట్స్ సాధన వలన యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఊటుకూరు ఎంపీటీసీ నాగ చంద్రశేఖర్ రెడ్డి, 12 వ వార్డు కౌన్సిలర్ రెడ్డిమాసి రమేష్ నాయుడు తెలియజేశారు. ఆదివారం జిఎంసి క్లబ్ లో గల ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేఖర్ రెడ్డి, రమేష్ నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ సాధన వలన ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆత్మరక్షణ విద్యలో శిక్షణ పొందడం ఆవశ్యమని తెలిపారు. ప్రభుత్వం విద్య, ఉపాధి, ఉద్యోగాలలో మార్షల్ ఆర్ట్స్ కు స్థానం కల్పించి క్రీడాకారులను ప్రోత్సహించడం జరుగు తోందని వివరించారు. పిల్లల్ని మార్షల్ఆర్ట్సనందుశిక్షణకుప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. అకాడమీ మాస్టర్ బి.సునీల్ మాట్లాడుతూ19 మంది క్రీడాకారులు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నందు పాల్గొని ఉత్తీర్ణులై బెల్టు, సర్టిఫికెట్లు సాధించారని తెలిపారు. తమ అకాడమీ ద్వారా అనేకమంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోరాణించడంజరిగిందని, సరైనసహకారంలభిస్తేదేశంగర్వించేక్రీడా కారులను అందించేందుకుద్రోణాచార్యమార్షల్ ఆర్ట్స్ అకాడమీసిద్ధంగాఉందనితెలియజేశారు. ఈ కార్యక్రమంలోఅకాడమీఉపాధ్యక్షులుబచోటి భాస్కర్, ప్రధానకార్యదర్శిచౌడవరంనరసింహ, కోచ్ గంగా రామ్, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైసిపి నుండి 250 కుటుంబాలు టిడిపిలో చేరిక



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** బద్వేల్ మాజీ జెడ్పిటీసీ ఎద్దుల ప్రసాద్ ఆయన వెంట సుందరయ్య కాలనీ, మంగళ కాలనీ, శివనగర్ లోని దాదాపు 250 కుటుంబాలు వైసిపి ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిలో మున్నేలి సుధాకర్, ఎద్దుల ప్రతాప్, షేక్ నాయబ్ రసూల్,బద్వేల్ శివ, బాలయ్య,ఖజావల్లి, శౌరి, సిద్ధవటం రవి, ప్రొద్దుటూరు బాషా,సుబ్బరాయుడు, మస్తాన్ , కొల్ల శ్రీను,గోపి వైఎస్ఆర్సీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మరియు యువనేత రితేష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోశన్నా ఆధ్వర్యంలో చేరడం జరిగింది. కార్యక్రమంలో బద్వేల్ మున్నిలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంగలరెడ్డి , బిగ్ బాస్, జహంగీర్ బాషా, టీవీఎస్ రవి, కౌన్సిలర్ హస్సన్, మితికాయల రమణ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుసుమకు ఘన నివాళి

ఏడూరు కార్యక్రమానికి హాజరు కాలేకపోవడంతో డిన్నర్‌కు

హాజరైన ఎమ్మెల్యే మేడా మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డిలు



**వీరబల్లి మేజర్‌న్యూస్ :** వీరబల్లి లోని స్వర్గీయ మాజీ జడ్పిటిసి రామకృష్ణారెడ్డి సతీమణి మాజీ సర్పంచ్ కుసుమ కుమారి మృతి చెందిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి ఏడూరు కార్యక్రమానికి రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డిలు హాజరు కాలేక పోవడంతో ఆదివారం వైఎస్ఆర్సిపి యువ నాయకుడు వీర నాగిరెడ్డినివాసంలోఏర్పాటుచేసినవిందులోవారు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు ధర్మారెడ్డి వివేకా రెడ్డి సత్యనారాయణ రెడ్డి తాటి గుంటపల్లె ఎంపీటీసీపురుషోత్తంరెడ్డిబీసీనాయకుడురవిశంకర్ లతో పాటు మంత్రి శివారెడ్డి వీరబల్లి సుండుపల్లెలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు పైస్థాయికి ఎదగాలన్నదే...ఉపాధ్యాయుల ఆకాంక్ష

**వేంపల్లె మేజర్ న్యూస్ :** ప్రతివిద్యార్థి పైస్థాయికి ఎదగాలన్నదే ఉపాధ్యాయుల ఆకాంక్షనని ఉపాధ్యాయులు బాలకొండయ్య, మధుసూదన్ రెడ్డి, జరీనా, గౌస్ పేర్కొన్నారు. ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య ఉన్నత పాఠశాల 2000-01 పదవ తరగతి బ్యాచ్ విధ్యార్థులు ఉపాధ్యాయులకు శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అలాగే నమస్కార వందనంతో గౌరవించారు. అనంతరం వారు మాట్లాడుతూ విధ్యార్థి జీవితంలో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం చాలా అవసరమని తెలిపారు. దీంతో భవిష్యత్తులో ముందుకు వెళ్లేందుకు దోహద పడుతాయన్నారు. అలాగే సేవాభావంకలిగిసమాజ సేవలో భాగస్వామ్యం కావాలని కోరారు. అనంతరం పూర్వ విద్యార్థులకు వారు కండువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బి.శ్రీనాధ్ రెడ్డి, శివకేశవరెడ్డి, అమర్నాథరెడ్డి, ఖాదర్, దిలిప్ కుమార్ రెడ్డి, రామాంజనేయరెడ్డి, ప్రవీణ్ కుమార్, నాగమల్లారెడ్డి, చంద్రఓబుల్‌రెడ్డి,మహేశ్వరరెడ్డి,డక్కా రమేష్, ఇమామ్ హుస్సేన్, శివప్రసాద్, నాగిరెడ్డి, రవిశంకర్ రెడ్డి, ఉత్తమారెడ్డి, బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



## పునీత యోహాను దేవాలయ రెండవ వార్షికోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని ఆర్ సి ఎం చర్చి కాలనీ వద్ద ఉన్న పునీత యోహాను దేవాలయ రెండవ వార్షికోత్సవ దినోత్సవ సందర్భంగా కలసపాడు మండలంలో ఉన్న క్యాథలిక్ ప్రజలకు, ఫాదర్ కొత్తపల్లి మనోహర్ ఆధ్వర్యంలో దివ్యబలి పూజ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పునీత యోహాను దేవాలయము ఏర్పాటుచేసి రెండు సంవత్సరములు పూర్తయిన సందర్భంలో, వచ్చిన భక్తాదులందరిక సగిలి, డేవిడ్ పేరు మీద వారి అన్న అయిన రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత శ్రీ ఎస్. భజన పుల్లయ్య వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు దేవుని ఆశీర్వాదాలు మెండుగా ఉండాలని విచారణ గురువులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గ్రామ ప్రజలు, గ్రామ ఉపదేషులు, విశ్వాసులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి

### డీసీసీ అధ్యక్షుడు షేక్ అల్లాబకష్



**రాయచోటి న్యూస్:** ఉమ్మడి కడప జిల్లాలో ఈనెల 29న కడప నగరంలోని జయరాజ్ గార్డెన్ లో జరిగే పిసిసి చీఫ్ వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని విజయ వంతం చేయా లని అన్నమయ్య డిసిసి ధ్యక్షురాలు షేక్ అల్లాబకష్ తెలిపారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఏపీసిసిగా వైయస్ షర్మిల పదవి బాధ్యతలు చేపట్టి తొలిసారిగా ఉమ్మడి కడప జిల్లాలో పార్టీ కార్యకర్తలమొదటి,సమావేశానికి హాజరవుతున్న ఆమెకు అన్నమయ్య జిల్లా తరపున ఘనస్వాగతం పలకాలని ఆయక`కోరారు. దివంగత నేత వైయస్‌ఆర్ ఆశయాలను నెరవేర్చడానికి, ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధించడానికి ఏపీ కాంగ్రెస్ పార్టీ పగ్గాలను చేపట్టడం మాకెంతో ఆనందంగా ఉందని ఆయన చెప్పారు.ఇక రాష్ట్రంలోకాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చేసినట్టే అన్నారు. ఈ కార్యక్ర మంలో డిసిసి మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్, ఉపాధ్యక్షుడు దర్బార్, కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్నకృష్ణ, కార్యదర్శి యహియా, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖాదర్ వలీ పాల్గొన్నారు.

## రాయలసీమ సమగ్రాభివృద్ధి - రాజకీయ పార్టీల తీరు సమీక్ష

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ కృష్ణ గీతాశ్రమం లోని శారద జూనియర్ కళాశాలలో రైతు సేవా సమితి, ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన రాయలసీమ సమగ్రాభివృద్ధి-రాజకీయ పార్టీల తీరు కార్యక్రమంలో పాల్గొని రైతు సమస్యల మీద పోరాడవలసిన అవసరం ఉందన్నారు. రాజుపాలెం రైతులతో కలిసి సుమారు 1000 మంది రైతులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి రైతులలో రైతు సమస్యల మీద ఒక అవగాహన కల్పిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు వక్తలు బొజ్జా దశరథరామి రెడ్డి రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఎ.వి రమణ రైతు సేవా సమితి నియోజక వర్గ అధ్యక్షులు ఆవుల రఘురాముడు న్యాయ విద్యార్థి యూనియన్ గంజికుంట నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వెలుగు ఉదయ్ మోహన్ రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మండలంలోని కోళ్లబైలు పంచాయతీ,అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ నందు మదన పల్లె 2వ పట్టణ పోలీస్ స్టేషన్ రైటర్ రామ్మూర్తి విచ్చేసి వెలుగుసంస్థలోనివృద్ధులకు వెలుగు సిబ్బందికి ప్రత్యేక కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. మొదటగా మదన పల్లె 2వ పట్టణ పోలీస్ స్టేషన్ రైటర్ రామ్మూర్తి వెలుగు చిన్నారులను, వృద్ధులను సిబ్బం దిని ప్రేమతో పలకరించి అందరి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తన వాక్చాతుర్యంతో విలువలున్న నీతి కథలతో ప్రతి ఒక్కరిని ఆలోచింపజేశారు.తన చమత్కారం తో అందరిని నవ్వించి అలరించి,తన కవిత్వంతో పేగు బంధం గురించి మాతృత్వం గురించి అందరిని మంత్ర ముగ్ధులను చేశారుసమయం ఎప్పుడు కలసి వచ్చిన వెలుగు సంస్థకి విచ్చేసి తన వంతు బాధ్యతను నిర్వహిస్తాననితెలిపారు. వృద్ధులను ప్రోత్సహించగా రమణమ్మఆదిలక్ష్మమ్మజానపద గీతాలను ఆలపించి అందరిని అలరించారు. ఆయన మాట్లాడుతూ వెలుగుసంస్థఒక్క విశిష్ట సేవలు చిరస్మరణీయ మని,సొంత వారికే భారం అనుకునే దివ్యాంగులకు వృద్ధులకు అందిస్తున్న ఈ సేవ ఒక యజ్ఞంలా మదనపల్లిలో చుట్టూ ప్రక్కల పరిసర ప్రాంతాలలో నిరంతరంకృషి చేస్తున్నదని కొనియా డారు.నిరంతరం అహర్నిశలు ఈదివ్యా ంగులకు వృద్ధులకు వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి అందిస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. అనంతరం రామ్మూర్తిని వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి మరియు వెలుగు సిబ్బంది అందరూ కలసి ప్రేమతో ఘనంగా శాలువాతో సత్కరించి, మొమెంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె 2వ పట్టణ పోలీస్ స్టేషన్ రైటర్ రామ్మూర్తి,వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి,వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి,వెలుగు ప్రిన్సిపాల్ లీనాకుమారి,వెలుగు సిబ్బంది,వెలుగు వృద్ధులు, చిన్నారులు పాల్గొన్నారు.

# పీలేరు రా.. కదలిరా సభ గ్రాండ్ సక్సెస్

### - సభకు తరలివచ్చిన జనసంద్రాన్ని చూసి వైకాపాకు గుబులు - టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, పీలేరులో శనివారం జరిగిన రా.. కదలి రా సభ విజయవంతం కావడంతో అధికార వైకాపా నాయకులకు గుబులు మొదలైందని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ పేర్కొన్నారు.ఆదివారం నిమ్మన పల్లి సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీలేరు సభకు తరలివచ్చిన జనాన్ని చూసి వైసీపీ నాయకుల్లో ఓటమి భయం మొద లైందన్నారు. జగనన్న వదిలన బాణం షర్మిలమ్మ యూటర్న్ తీసుకుని జగన్ కే తగులుతోందని ఎద్దేవా చేశారు.ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో నిర్వహిస్తున్న సిద్ధం కార్యక్రమంలో తాను చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక పోతున్నారన్నారు.ముఖ్యమంత్రిమూడు రాజధానులు ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు.ఇంట్లో సొంత చెల్లికి, తల్లికి న్యాయం చేయలేని వారు ఆంధ్ర రాష్ట్రప్రజలకు ఏ విధంగా న్యాయం చేస్తారని ప్రశ్నిం చారు.షర్మిల ఆంధ్ర రాకతో జగన్ గుండెల్లో రైలు పరిగెడుతున్నాయని,తల్లి విజయమ్మతో దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో రైతుల సబ్సిడీ నిలిపివేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి,చరిత్ర హీనులుగా మిగిలిపోతాడని విమర్శించారు.ఏది ఏమైనప్పటికి ప్రజల్లో మార్పు మొదలైందని రాష్ట్రంలో త్వరలో జరగబోవు శాసన సభఎన్నికల్లోటిడిపి ప్రభంజనం సృష్టిస్తుం దని,ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు మరోసారి బాధ్యతలు స్వీకరిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ బద్దెల రాజన్న,కప్పల ఆనంద్,రామచంద్ర నాయుడు,గండికోట గణేష్ బాబు,వెంకట్రమణ, గుండ్లకృష్ణయ్య,ఎం.జయరాం పాల్గొన్నారు.

# మోరగుడి గ్రామంలో టిడిపిలోకి భారీగా చేరికలు

### తెలుగుదేశంలో చేరిన 60కుటుంబాలు



టిడిపిలోకి కండువా వేసి ఆహ్వానిస్తున్న భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు మండలం మోరగుడి గ్రామానికి చెందిన బలమైన క్యాడర్ కలిగిన 60 కుటుంబాల ఆదివారం తెలుగుదేశం పార్టీ తీర్థం తీసుకున్నారు. వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి పార్టీ లోకి ఆహ్వానించారు. చౌడం జొల్లు నడిపి సుబ్బరాయుడు, మహరాజు, తిరుపతి రాజు, లింగ రావు, పాండురంగడు, చౌడం జొల్లు పాండు, చంద్రశేఖర్, శివ, నరేంద్ర, తులసీదాసు, సురేష్ బాబు, తిలక్, భాస్కర్, మహేష్, సుబ్బరాయుడు, ఈశ్వర్, అంజి, సుబ్బయ్య,భార్గవ్ రాముడు,కళ్యాణ్,మోహన్ కుమార్, కొండయ్య, రఘు,సురేంద్ర, లోక్నాథ్, సుబ్బరాయుడు, బాలు గ్రామ్, పార్వతి, నరసింహులు, కోటయ్య, రమణ, కుమార్, నరేంద్ర, పల్లా బాబు, భాస్కర్, చైతన్యకుమార్, వెంకటేష్,భాను ప్రకాష్, సురేంద్ర,మురళి,సుబ్బయ్య,నాగల నరసింహులు, రాంబాబు,ముని,ప్రసాద్,భాగ్యరాజ్, వీరు, రాజు, పరమేష్, తిరుమలయ్య, గణేష్, జోగేంద్ర, రామ కృష్ణ, వెంకటకృష్ణ,తదితరులు పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా భూమేష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారు సైనికుల్లా పనిచేసి రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి, చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా, తనను ఎమ్మెల్యేగాగెలిపించాలనికోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మోరగుడి గ్రామ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



గ్రామస్తులు స్వాగతం పలుకుతున్న దృశ్యం

# కలెక్టరేట్ ఎదుట ధర్నా

### ఎపిటిఎఫ్ రాష్టఉపాధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి




**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** మున్సిపల్‌టీచర్లసమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఫిబ్రవరి ఒకటవ తేదీన కడప కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్నట్లు ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ. శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. స్థానికంగా వున్న ఎపిటిఎఫ్ కార్యాలయంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం విడుదలచేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్య క్షులు శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ టీచర్లకు సర్వీస్ రూల్స్ ను రూపొందించాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు చేపట్టా లని, మున్సిపల్ టీచర్లకు ప్రావిడెంట్ ఫండ్ సౌక ర్యాన్ని కల్పించాలని, మున్సిపాలిటీలకు ప్రత్యేకంగా ఎంఈఓ లను ,ఉప విద్యాశాఖ అధికారులను నియమించాలని, పెరు గుతున్నజనాభాకు అనుగుణంగానూతన పాఠశాల లను ఏర్పాటు చేయాలనే ప్రధాన డిమాండ్లతో పిబ్రవరి ఒకటవ తేదీన రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు చేపడుతున్నామని ఈ ధర్నాలకు పెద్ద సంఖ్యలో మున్సిపల్ ఉపాధ్యాయులు హాజరై మున్సిపల్ టీచర్ల సమస్యలను ప్రభుత్వానికి తెలియచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట ఆడిట్ కమిటి సభ్యుడు క్రిష్ణారెడ్డి,రాష్టకౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి,పట్టణశాఖఅధ్యక్షుడు కొండారెడ్డి, జిల్లాకౌన్సిలర్లు నరసింహారెడ్డి,వెంకటేశ్వర్లు,బాబుల్ రెడ్డి,నాగిరెడ్డి,రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేద ప్రజలకు ఓ వరం

**– వైసీపీ నియోజకవర్గం ఇంచార్జి నిస్సార్ అహ్మద్**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** సీఎం సహాయ నిధి పేద ప్రజలకు ఓ వరమని వైసీపీ మదనపల్లె నియోజకవర్గం ఇంచార్జి నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు.ఆదివారం సొసైటీ కాలనీలోని వైఎస్ఆర్సిపికార్యాలయంలోలబ్ధిదారులకు రూ.17, 60,000 చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి హాజరయ్యారు.వారి చేతుల మీదుగా మదనపల్లి మండలానికి చెందిన ఐదుగురు,నిమ్మనపల్లి మండలానికి చెందిన ఒకరికి సీఎం సహాయనిధి చెక్కులను ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్యశ్రేయస్సు కోసం ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యతనిస్తున్నార న్నారు.ఈ నేపథ్యంలో ఆరోగ్యశ్రీ పరిధిలోకి 3000 జబ్బులను తీసుకొచ్చా రని,ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందిస్తూ అండగా నిలబడ్డార న్నారు.సీఎం జగన్ ఓ మహా వృక్షం లాంటి వారని ఆ వృక్షం పచ్చగా ఉంటే పదిమందికి నీడనిస్తుం దన్నారు.నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పరితపిస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డినిమరోసారి ప్రజలు ఆశీర్వదించాల న్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ ప్రజారంజకమైన పాలన అందిస్తూ రాష్ట్ర ప్రజల జీవితాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెలుగులు నింపుతున్నారని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగానిలిచాయనికొనియాడారు.ఈ కార్యక్రమంలోమున్సిపల్‌చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి,సీటీఎం సర్పంచ్ ఆనంద పార్థ సారథి,జెసిఎస్ ఇన్చార్జులు అనంత మునిశేఖర్,రామ్మోహన్‌రెడ్డి,కౌన్సిలర్లుబిఎ ఖాజా, రామిశెట్టిశివయ్య,కరీముల్లా,ఎం.వి.రమణ, ఈశ్వర్ నాయక్,రేణుకమ్మ,వైసిపి నాయకులు వెలుగు చంద్ర,సలీం,సుధాకర్,ఇర్ఫాన్ పాల్గొన్నారు.

# పులివెందుల పురోభివృద్ధికి సహకరించండి

**మానవత డైరీ ఆవిష్కరణలో చైర్మన్ వరప్రసాద్**




**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణ పురోభివృద్ధి, పరిశుభ్రపట్ట మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తనువంతు సహకారం అందించాలని మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొంటూ డైరీలో ఆవిష్కరించారు.వాటిలో భాగంగా ఆదివారం పట్టణ పౌరులకు సంస్థ సభ్యులు తగిన అవకాహన కల్పిస్తూ పురోభివృద్ధి, మరియు పరిశుభ్రతను కాపాడటంలో భాగస్వాములు కావాలన్నారు. పులివెందల పెన్షన్ భవనంతో ఆదివారం సంస్థ కార్యదర్శి జి.చంద్రశేఖర రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన ప్రపంబించారు. మానవత సంస్థ పురోభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. అనంతరం ముఖ్య అతిథితైన పట్టణ ప్రముఖులు మైనింగ్ యజమాని గువ్వల గందాధర, ఎస్.సి.ఎస్. ఎస్. కళ్యారో మండప యజ మాని సారెడ్డి చంద్ర శేఖరరెడ్డి, కౌన్సిలర్ కిషోర్లు మాట్లాడుతూ మానవత సేవలు మరింత విస్తృతం కావాలని, అవి యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. సంస్థకు తన వంతు చేయూత ఉంటుందన్నారు. మానవత సంస్థ పంపిణీ చేసే బ్యాగుల తయారీ వ్యయాన్ని తాము భరిస్తామని చంద్రశేఖర్ రెడ్డికి హామీ ఇచ్చారు. అనంతరం మానవతా డైరీలను మున్సి పల్ చైర్మన్ వరప్రసాద్, గువ్వల గంగాధర్ రెడ్డి పో రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పార్నపల్లి కిషోర్ ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి అధ్యక్షులు డి చంద్రశేఖర్ రెడ్డి పెన్షనర్ల సంఘ అధ్యక్షులు ఏవి గోపాల్ రెడ్డి రిటైర్డ్ లెక్చరర్ ఎస్ చంద్రశేఖర్ రెడ్డి రజియాన్, సభ్యులు చెవ్వ కృష్ణారెడ్డికోశాధికారిహరి చంద్ర శేఖర రెడ్డి, పెన్షన్ల సంఘ అధ్యక్షులు డి.ఏ.వి గోషాలరెడ్డి, రిటైన్డ్ లెక్చరర్ ఎస్. చంద్రశేఖరరెడ్డి రజియన్ సభులు చద్యా కూష్ణారెడ్డి కోశాధికారి లు హాజరైన వారికి అల్పాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# జగన్ రెడ్డిని ఓడించేందుకు జనం సిద్ధం

**– కురుక్షేత్ర ధర్మ యుద్ధంలో టిడిపి, జనసేన గెలుపు ఖాయం**

**– టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల**



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** జగన్ రెడ్డి దురాగతాలకు ప్రజా కోర్టులో శిక్ష పడే సమయంఆసన్నమైందని,ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని జగన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నేతలు చెబుతుంటే మరోవైపు ప్రజలు కూడా వారిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గఇంచార్జ్‌బత్యాల చంగల్ రాయుడు అన్నారు ఆదివారం నాడు బత్యాల భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి అహంకారానికి, వైయస్సార్సీపీ అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు రైతులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు సిద్ధమయ్యారని తెలిపారు. రాష్ట్రాన్ని పూర్తిగా నాశనం చేసిన వైయస్సార్సీపి పార్టీ ప్రజలకు అవసరం లేదని, ఎన్నికల తర్వాత ఆ పార్టీ కను మరుగవుతుందని జోష్యం పలికారు. రానున్న కురుక్షేత్రధర్మ యుద్ధంలో టిడిపి, జనసేన కూటమి విజయం తథ్యమని అన్నారు.ఈ ఐదేళ్ళలో జగన్ రెడ్డి ఒక ప్రాజెక్టు కూడా నిర్మించలేదని, టిడిపి అధికారంలో ఉంటే సాగునీటి ప్రాజెక్టులన్ని పూర్తవుతాయని తెలియ జేశారు. కొత్త కొత్త పన్ను లతో జగన్ రెడ్డి జనాన్ని జలగలా పీల్చేస్తున్నాడని ఆరోపించారు. వైయ స్సార్సీపి బాధితులే టిడిపి స్టార్ట్ క్యాంపెయినర్లని వివరించారు.విద్యుత్తు, మద్యము, నిత్యావసర ధరలు, ఆర్టీసీ చార్జీలు గత ప్రభుత్వం కంటే ఐదు రెట్లు పెరిగాయని, టిడిపి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తే జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఇసుక సామాన్యులకు అందనంత దూరాన చేరిందని అన్నారు. వైసిపి అసమర్థ పాలన వలన రాష్ట్రంలో అప్పులు పెరిగి భారీగా పెరిగిన వడ్డీల భారం ప్రజలపై పడుతోందని ఆవేదన చెందారు. జగన్ రెడ్డి ఓ తెలివైన రాజకీయ వ్యాపారి అని ఆరోపించారు. తాడేపల్లి ప్యాలెస్ కు నేరుగా డబ్బులు చేరవేసేందుకే మద్యం దుకాణాలలో ఆన్లైన్ చెల్లింపులు లేవని ఆరోపించారు. నాసిరకం మద్యంవలన సుమారు 35 లక్షల మంది ఆసుపత్రి పాలవగా 30 వేల మంది మరణించారని వివరించారు.ఈ సైకో ముఖ్యమంత్రిని తరిమికొట్టి వైసిపి పార్టీని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఇందుకు కేవలం 74 రోజులు మాత్రమే మిగిలి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కలసి రండి

**– పార్టీకి అదనపు బలం చేకూర్చడానికే ఘర్ వాపసి – కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి పార్టీ సానుభూతి పరులు, పార్టీ వదలి దూరంగా ఉన్న వారు,గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులుగా వున్న వారు తిరిగి క్రియాశీలకంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పిలుపునిచ్చారు.ఘర్ వాపసి కార్యక్రమంలో భాగంగా ఆదివారం మదనపల్లె నియోజకవర్గం పొన్నూటిపాళ్యం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటీసి అమరనాథ్ రెడ్డి,సీనియర్ నాయకులు బయ్యారెడ్డిలను కలసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈసందర్భంగారెడ్డి సాహెబ్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసి స్తబ్దతగా ఉన్న ప్రతి ఒక్కరూతిరిగిపార్టీలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీలోక్రియాశీలకంగా పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రజలకు సుపరిపాలన అందు తున్నారు.కేంద్ర, రాష్ట్ర విధానాలతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారని,కాంగ్రెస్ పాలన కోసం ఎదురు చూస్తున్నారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె మండలఅధ్యక్షులు వై.సురేంద్ర రెడ్డి,నియోజకవర్గం ఎస్టీసెల్ అధ్యక్షులు సోమశేఖర్, సీనియర్ నాయకులుకె.నారాయణరెడ్డి,టౌన్‌జనరల్ సెక్రటరీ మహమ్మద్ అలీ,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్,రూరల్‌మండలయూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శరత్ కుమార్ రెడ్డి,బయ్యారెడ్డి పాల్గొన్నారు.

# మన్నూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** మన్నూరు జిల్లా పరిషద్ హైస్కూల్ లో వైభవంగా జరిగింది 70 మండి పూర్వపు విద్యార్థి విద్యార్థునీలు పాల్గొని సమ్మేళనాన్ని జయప్రదం చేయడం జరిగింది దాదాపు 32 సంవస్త్రారాల తరువాత కలవడంతో ఒకరిని ఒకరు ఎంతో ఆప్యాయంగా పలకరిచుకోవడం ఆనాటి స్కూల్ రోజులు గుర్తు చేసుకొంటూ మరొక్కసారి వారి బాల్య స్మృత్జులు తో అనడానికి అవధులు లేవు . ఆనాటి హెడ్ మాస్టర్ శంకరయ్య సార్ని ఘనంగా సన్మానించుకోవడం శంకరయ్య పేరుమిద స్టేజి ని నిర్మించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మూర్తి సార్ శివరామిరెడ్డి వెంకటసుబ్బయ్య తెలుగుపండిట్ చెంచు నాగయ్య టీచర్ ఓబులేషు ఇలా ప్రతి వక్కరు పాల్గొని ఈ సమ్మేళనాన్ని జయప్రదం చేయడం జరిగింది . పూర్వ విద్యార్థులు అందరూఆట పాటలతో సంతోషంగా గడపడం ఒకరికి ఒకరు గిఫ్ట్ ఇచ్చుకోవడం చాలా ఆనందం కలిగించింది.ఉదయం 9 గంటలకు మొదలైన కార్యక్రమం సాయంత్రం 5 గంటలకు ముగించింది . 32 రెండేళ్ల తరువాత కలిసిన మిత్రులు విడిపోయే సమయంలో భావోద్వేగంతో విడిపోవడం చాలా బాధను కలిగించింది మొత్తం మీద ఒక అద్భుతమైన కలయిక మరపురాని గుర్తులకు ఆదివారం మన్నూరు జిల్లాపరిషద్ హై స్కూల్ వేదిక అయింది

# వైసీపీ గెలుపే మా లక్ష్యం’

**– అన్నమయ్య జిల్లా మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్**

**– ప్రధాన కార్యదర్శి షేక్ పర్వీన్**



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా లో ఇటీవల జిల్లా వైసీపీ మహిళా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన షేక్ పర్వీన్ను రాయచోటి పట్టణ పరిధిలోని ఆమె నివాసంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఫయాజుర్ రహ్మాన్, జిల్లా వైసీపీ విభాగం మైనార్టీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ లు సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మరోసారి వైసీపీని గెలిపించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేశారని ఈ క్రుషి రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. అంతేకాకుండా మైనార్టీలకు అండగా ఉంటూ మైనార్టీల అభివృద్ధికి ఎమ్మెల్యే తన వంతు సహాయ సహకారాలు చేస్తూనే ఉన్నారని అలాంటి ఎమ్మెల్యేని ఎన్నడూ చూడలేమన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట నియోజకవర్గం సింగనవారి పల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రత్తిపాటి చెంగయ్య నాయుడు కొద్దిరోజులక్రితంయాక్సిడెంట్‌జరగడంకారణంగాఇంట్లో విశ్రాంతి తీసుకుంటూ ఉన్నారు ఈ విషయం తెలుసుకున్న గంటా నరహరి కొద్దిరోజుల క్రితం ఆయనస్వగృహంలోచెంగయ్య నాయుడుని కలిసి పరామర్శించారు. చెంగయ్య దగ్గరికిగంటానరహరిబృందంవెల్లి50,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు కార్యక్రమంలో తెలుగు దేశం రాజంపేట మండలఅధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



## బి.మఠం మండలంలో పలు భవనాలను ప్రారంభించిన మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాం రెడ్డి



**మైదుకూరు మేజర్‌న్యూస్** : మైదుకూరు నియోజకవర్గం(బ్రహ్మంగారి మఠం మండలం లోని మల్లేపల్లి గ్రామంలో 43 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని 23 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వైయస్సార్ రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. అలాగేమల్లెగుడిపాడు గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో స్వచ్ఛమైన తాగునీరు మినరల్ ప్రారంభించి43 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన నాగిశెట్టిపల్లి గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించి అనంతరంరేకలకుంట గ్రామంలో 43 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని మైదుకూరు శాసన సభ్యులుశెట్టిపల్లి రఘురామిరెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.మఠం మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డి మరియు జెడ్పిటిసి మండలానికి సంబంధించిన సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అధికారులు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయుడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాజంపేట ఎమ్మెల్యే మేడా వేంకట మల్లికార్జున్ రెడ్డి



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రం పరిధి లోని పుల్లారెడ్డి గారి పల్లి సమీపంలో 24 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలురుల గురుకుల పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసి నూతన భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులతో అధికారు లతో మండల ప్రజాప్రతినిధులతో భవన నిర్మా ణం పై చర్చ చర్చిం చారు.అలాగే ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా నియోజకవర్గ స్థాయిలో కబడ్డీ ఆటనందు ఫస్ట్ ప్లేస్ వచ్చిన సుండుపల్లి కబడ్డీ జట్టు సభ్యులను అభినం దించారు.ఈ కార్యక్రమంలో సుండుపల్లి మండల జడ్పిటిసి,ఎంపీటీసీలు,జేసిఎస్ కన్వీనర్, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సిపి మండలం సీనియర్ నాయకులుమైనార్టీ నాయ కులు, ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల జిల్లాస్థాయి అధికారులు, ఉపా ధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డయాబెటిస్ వైద్య శిబిరానికి విశేష స్పందన

**కమలాపురం మేజర్‌న్యూస్ :** స్థానిక సిఎస్ఐ టౌన్ చర్చి ఆధ్వర్యం లో ఆదివారం నిర్వహించిన డయాబెటిస్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. రెవరెండ్ భరత్ హెరాల్డ్ బాబు ప్రార్థనతో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కడప డాక్టర్ మోహన్ డయాబెటిక్ స్పెషాలిటీ కేర్ సెంటర్ వైద్య బృందం ఈ శిబిరంలోపాల్గొనిఆరోగ్యపరీక్షలు నిర్వహించారు అందులో భాగంగా షుగర్ పరీక్షలు బిపి కంటికి సంబంధించి వైద్య సేవలు అందించారు. సుమారుగా 150 మంది వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించు కున్నారు, అవసరమైన వారికి మందులు కూడా అందించారు..



## కార్పోరేట్ సంస్థలు ప్రవేశాన్ని నివారించేందుకు శాశ్వత పరిష్కారం యోచించాలి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** కార్పోరేట్ సంస్థలు ప్రవేశాన్ని నివారించేందుకు శాశ్వత పరిష్కారం యోచించాలని ఎంపి అవినాష్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక వివేకానంద క్లాత్ మార్కెట్‌లో కార్పోరేట్ వ్యవస్థలతో చిన్న, మధ్య తరగతి వ్యాపా రులకు ఇబ్బంది అనే విషయమై నిర్వహించిన బహిరంగ సభలో ఎంపి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు, వైస్ ఛైర్మన్ బంగారు రెడ్డి తదితరులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా వస్త్ర వ్యాపారుల జేఏసీ గౌరవాధ్యక్షులు పల్లా శేషయ్య మాట్లాడుతూ కార్పోరేట్ వ్యవస్థలతో చిన్న, మధ్య తరగతి వ్యాపారులకు ఇబ్బందికర మని, వీటి ఆగమనాన్ని నిరోధించేందుకు ప్రజల మద్దతు కావాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు మాట్లాడుతూ తమ సమస్యలు వినేం దుకు విచ్చేసిన ఎంపి, ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో రిలయన్స్ వారు కూడా ప్రొద్దుటూరు పట్టణంలో స్వంత మాల్ ఏర్పాటు చేయాలని ఆలోచించి సరైన వ్యాపారం వుండదని అద్దే భవనాలలో నడుపుతున్నారని వివరించారు. కార్పోరేట్ వారు ప్రవేశించి తొలుత ప్రజలను భారీ డిస్కౌంట్ లతో ఆకర్షించి, తరువాత ధరలు పెంచే ప్రమాదంవుందన్నారు. ఈ తరుణంలో పట్టణంలో వున్న చిన్న, మధ్య తరగతి వ్యాపారులం 500 మంది వేరే ఆదాయ మార్గాలను చూసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుం దని తెలిపారు. అనంతరం ఆ కార్పోరేట్‌సంస్థలవారు ప్రజలపై భారం మోపుతా రని వివరించారు. కావున ప్రజలు గమనించి నాణ్యత, మన్నిక కలిగి సరసమైన ధరలకు వస్త్రాలు అందించే తమను ఆదరించాలని కోరారు. అనంతరం ఎంపి అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కార్పోరేట్ సంస్థలు చిన్న, మధ్య తరగతి పట్టణాలలోకి ప్రవేశిం చకుండా నిరోధించే విషయమై సీఎం జగన్ మోహన్ రెడ్డికి వివరిం చామని, ఆయన సానుకూ లంగా స్పంది ంచారన్నారు. కార్పోరేట్ సంస్థలు ఏర్పాటైన తొలి రోజు నుండి డిస్కౌంట్లతో ప్రజలను ఆకర్షించి మోనోఫలీ సృష్టించే ప్రమాదం వుందన్నారు. కావున వారు చిన్న, మధ్య తరగతి పట్టణాలలోకి ప్రవేశించే సమయంలో మున్సిపల్, ఎలక్ట్రికల్ శాఖల వారు అనుమతులు ఇవ్వకుండా తీర్మానం చేయాలని వివరించారు. ప్రజలకు ఈ విషయాలపైఅవగాహన కల్పించాలని సూచించారు. కార్పోరేట్ సంస్థల ప్రవేశంపై శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎంపి సూచనలు పాటిస్తూ మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కౌన్సిలర్,పాలకమండలితోకలిసి తీర్మానం చేస్తామని వివరించారు. కార్పోరేట్ సంస్థల ప్రవేశం నివారించేందుకు తొలి భీజం వేస్తామని హామీ ఇచ్చారు.


సూర్య
## పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే...
**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు అత్యవసరం: కే.కే

**చిట్వేలి మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ యువత ఉపాధ్యక్షులు కే .కే అలియాస్ కోటీశ్వర చౌదరి యువ గళం పాదయాత్ర సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు భవిష్యత్తుతరాలకుఆశాజ్యోతి రాజకీయాలలో అపార చాణిక్యుడు చంద్రబాబు నాయుడు సమక్షంలో పాదయాత్రలో పాల్గొన్న ముఖ్య సభ్యులు తో కలిసి కేక్ కట్ చేసి సంతోషంగా జరుపు కొన్నామని కే .కే తెలియజేశారుకే.కే మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలనపూర్తిగా గాడి తప్పిందని అసమర్ధ ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నాడని నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగిపో యాయని సాఫ్ట్వేర్ పరిశ్రమ పూర్తిగా కుదేలు అయిపోయిందని మన తెలుగు రాష్ట్రానికి చెందిన ఎందరో సాఫ్ట్వేర్ ఇంజనీర్లుప్రక్కరాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేసుకుంటున్నారని ఇలాంటి కష్టకా లంలో అపార రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి రాష్ట్రానికి కచ్చితంగా అత్యవసరమని ఇది ప్రజలు గుర్తించాలని కేకే తెలియజేశారు. జనవరి 27 2023 నా జీవితంలో మర్చిపోలేని రోజు కుప్పం లోని వరదరాజుల స్వామి ఆలయం నుండి యువ గలం పాదయాత్ర ప్రారంభమైనది 100 నియోజ కవర్గాలు 11 ఉమ్మడి జిల్లాలు226రోజులు3132కిలోమీటర్లుపాద యాత్ర విజయవ ంతంగా పూర్తి చేసుకుని విశాఖపట్నం దగ్గర ముగిసిందని అన్నారురాష్ట్రానికి యువ నాయకుడులోకేష్‌పార్టీకార్యకర్తల కోసం ఎంత వరకైనా వెళతాడని అది తన ప్రత్యక్షంగా చూసానని కష్టకాలంలో పార్టీకి ధైర్యాన్ని ఇచ్చి ప్రతి కార్యకర్తకు లోకేష్ సమర్ధుడు చంద్రబాబు నాయుడు కి తగిన వారసుడు శభాష్ అనిపించే విధంగా ఆయన ప్రవర్తించారని లోకేష్ అన్న సారథ్యంలో జరిగిన యువగలం పాదయాత్ర లో తను కీలకమైన రూట్ మ్యాప్ బాధ్యతలు తీసు కోవడం దానికి కిలారీ రాజేష్‌తనకుప్రాముఖ్యత ఇవ్వడం నా జన్మ సార్ధకమైందనిరాష్ట్రభవిష్యత్తును మార్చే ఇలాంటి పాద యాత్ర తను కూడా అం దులో కీలకమైన పాత్రను పోషించడం లోకేష్ అన్నతో తిరిగిన క్షణాలు తన జీవితంలో మర్చిపో లేనని ఆయన తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ స్థానికకార్యకర్తలు మండల నాయకులు పాల్గొన్నారు



# రాజంపేట పార్లమెంట్ సెగ్మెంట్ జనసేన అభ్యర్థిగా సయ్యద్ ముకరం చాన్ కు అవకాశం దక్కేనా?

## రాజకీయాలలో సయ్యద్ మూస కుటుంబం రికార్డ్ అంటున్న మైనార్టీలు - జనసేన నాయకుడు పవన్ మైనార్టీలకు అవకాశం ఇస్తే గెలుపు ఖాయం అంటున్న మైనార్టీలు



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** రాజకీయాలలో ఒక గొప్ప రాజకీయ నాయకుడుగా పేరుగాంచిన సయ్యద మూస కుటుంబంలో 1/ 05/1978 జన్మించిన సంతానమే ఈ సయ్యద్ ముక్రరం చాన్. సయ్యద్ ముస అంటే దేశంలో నే ఒక గొప్ప రాజకీయ నాయకుడు అప్పటి రాష్ట్ర ప్రజలతో ప్రధాన మంత్రులతో ముఖ్య మంత్రులతో కేంద్ర మంత్రులతో మంచి సన్నిహితలతో మెదిగిన కుటుంబం. సయ్యద్ ముస కుటుంబం అని రాజంపేట సెగ్మెంట్ లో పలువురు చెప్పుకుంటుంటారు. మూస అంటే ఒక బ్రాండ్ ఆనాటి రాజకీయాలలో ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఉన్నా రాజకీయం జరిగేది కాదు అప్పటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తో మంచి సన్నిహిత సంబంధాలు ఆనాటి మొదలు ఈ నాటి శివరాత్రికి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి వరకు మంచి పలుకుబడి ఉన్న నేత. భారతదేశంలో ఎమర్జెన్సీ సమయంలో రాజ్యసభ సభ్యులుగాను పలు చైర్మన్లు రూపంలో రాష్ట్రంలోనూ రాజకీయంగా తన వంతు చక్రం తిప్పిన నాయకుడు. 1978లో రాజంపేట అసెంబ్లీ కాన్స్టెన్సీకి ఎమ్మెల్యే అభ్యర్థిగా జనతా పార్టీ తరపున పోటీ చేసిన సందర్భంగా అప్పటికే భారతదేశ జనతా పార్టీ ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న సయ్యద్ ముస. గొప్ప రాజకీయ నాయకుడి కుటుంబంలో ఆయన తమ్ముడు సయ్యద్ చాన్. రెండుమార్లు ఎన్నానమస్ సర్పంచ్‌గాను పుల్లంపేట మండలానికి అధ్యక్షులు గాను ఉంటూకుటుంబమేరాజకీయంగా పూర్తిగా పాతుకుపోయిన సందర్భం. సర్పంచులు ఎంపీటీసీ మండల కో ఆప్షన్ సింగల్ విండో మెంబర్ గ్రామపంచాయతీ స్థాయిలో ఎన్నో విధాల పదవులను వారి కుటుంబంలోనే అనుభవిస్తున్నటువంటి రాజకీయ నేపథ్యంలో వారి కుటుంబం నుంచి సయ్యద్ ముకరం చాన్ నేడు రాజకీయం అరంగేట్రం 1999 అప్పయ్య రాజుపేట గ్రామ ఎంపీటీసీగా మొదలైన ప్రస్థానం. జనసేన పార్టీ ఎంపీ అభ్యర్థిగా 2019లో రాజంపేట పార్లమెంట్ నుంచి పోటీ చేసేంతవరకు మరియు ఇప్పటివరకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మంచికి మారుపేరైన వ్యక్తి. ఈ ముఖరం చాన్. 1999 నుండి కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీగా మొదలైన తన సొంత రాజకీయ చరిత్ర కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ గాను మరియు 2009 భారతీయ జనతా పార్టీలో చేరి అప్పటి ఆంధ్ర రాష్ట్ర మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగుతూ రాష్ట్రం విడిపోయిన తర్వాత ఇప్పటి ఆంధ్ర రాష్ట్ర మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షుడిగ కొనసాగడం జరిగింది. భారతీయ జనతా పార్టీకి సంబంధించి దేశ రాజకీయ నాయకులతో మంచి సత్సంబంధాలు పెంచుకున్న.వ్యక్తి అదె సందర్భంగా 2019 సార్వత్రిక ఎన్నికల్లో జనతా పార్టీ తరపున రాజంపేట అసెంబ్లీ స్థానాన్ని కోరడమైనది అధిష్టానం నిరాకరించడంతోపవన్ కళ్యాణ్ పిలుపు మేరకు 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు జనసేన పార్టీ లో చేరి పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలకు అనుగుణంగా రాజంపేట పార్లమెంట్ టికెట్ దక్కించుకొని ధైర్యంగా పోటీ చేయడం జరిగింది. బెదిరింపులకు ప్రలోభాలకు ఏమాత్రం లొంగని వ్యక్తి ముఖరం చాన్ పవన్ కళ్యాణ్ కి నమ్మిన వ్యక్తిగా కీలక వ్యక్తిగా మారిన ముక్రరం చాన్ సార్వత్రిక ఎన్నికల్లో 40,000 ఓట్ల పైచిలుకుగా సాధించిన ఘనత ముక్రరంచాన్ కు దక్కింది. పవన్ కళ్యాణ్ భారతదేశం స్వతంత్రం తర్వాత ముస్లిం మైనార్టీ వర్గానికి గుర్తించి నాకు ప్రకటించిన సందర్భంగా ఆయన నమ్మకాన్ని నమ్ము చేయకుండా రాజకీయ ప్రయాణం కొనసాగించినటువంటి ఘనత ముఖరం చాన్ కు దక్కింది. నమ్మకానికి మారుపేరు అయినా ముక్రమ్ చాన్ పవన్కళ్యాణ్ గారికి అత్యంత విశ్వాసపాత్రుడుగా. నిలబెట్టింది. మైనార్టీ వర్గాల మీద మంచి పట్టున్న నాయకుడు ముస్లిమ్స్ కు ఏ సమస్య ఉన్న అండగా నిలబడే నాయకుడు ముస్లిం సమస్యల మీద అదే విధంగా తన నియోజీక వర్గంలో ఎక్కడ ప్రజలకు అన్యాయం జరిగిన స్పందించగల నాయకుడు రాజంపేట పార్లమెంట్లో మంచి పేరున్న నాయకుడు చట్టసభల్లో సమస్యల పట్ల బలంగా తన వానిని వినిపించగల నాయ కుడు అన్నమయ్య ,పింఛ డ్యాములు కొట్టుకుపోయిన సందర్భంగా ప్రజలకు అండగా నిలబడి ప్రభుత్వం మీద బలంగా జనసేన పార్టీ తరపున పోరాడిన నాయకుడు ప్రభుత్వ పరమైన తప్పులను ఎత్తి చూపిస్తూ ప్రజల గొంతుకై ప్రభుత్వానికి ఎదిరించిన నాయకుడు, గ్రామపంచాయతీ స్థాయి నుంచి పార్లమెంట్ స్థాయికి మంచి ఆశయంతో ఎదిగిన నాయకుడు ముకరం చాంద్. ముస్లిం సామాజిక వర్గంలో రాజకీయంగా నాయకులు చాలా తక్కువగా ఉంటారు కానీ అరుదైన నాయకులలో ఒకడు ముఖరంచాన్. పెద్ది రెడ్డి మిథున్ రెడ్డికి గట్టి పోటీ ఇవ్వగలగ నాయకుడు గెలుపుకు అందుకునే నాయకుడు. 2024 రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఆశీస్సులు మరోక్క మారు ముస్లిం సామాజిక వర్గానికి ముకరంచాన్‌కు కేటాయించేటట్లయితే రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ కైవసం చేసుకోగలుగుతుంది అని ఇది ప్రజానాడి. ఇప్పటి రాజకీయ పరిస్థితుల్లో అనుగుణంగా 2019 నుండి ఇప్పటివరకు పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో రాజంపేట పార్లమెంటరీ ఇన్చార్జిగా కొనసాగుతున్న ముకర్రం చాన్ పార్లమెంట్ నియోజకవర్గం లో మంచి పట్టు సాధించడం జరిగింది. రాజకీయ





కుటుంబానికి సంబంధించినటువంటి వ్యక్తి చాలా గొప్ప ఆశయాలు కలిగినటువంటి నాయకుడు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్లో ప్రజలకు సుపరిచితుడై మంచిపేరుసంపాదించినటువంటి నాయకుడు ఇటువంటి నాయకులు చట్టసభల్లో వెళితే తమ సామాజిక వర్గానికి జరిగే అన్యాయాలను ప్రశ్నించగలుగుతారు నిరంతరం కష్టపడతారు సమస్యల పట్ల ప్రజల పక్షాన నిలబడతారు పుట్టుకతో రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం లో ఉన్న వ్యక్తి రాజకీయంగా పావులు కదలించడంలో ఏమాత్రం వెనకడుగు వేయరు. 2019 జగన్మోహన్ రెడ్డి హావాలో దీటుగా ఎదుర్కొన్నటువంటి నాయకుడు ఏమాత్రం వెనకడుగు వేయబోడు పవన్ కళ్యాణ్ ఆలోచించాలి ముస్లిం సామాజిక వర్గానికి పెద్ద పీట వేసిన పవన్ కళ్యాణ్ ముస్లిం సామాజిక వర్గానికి న్యాయం చేస్తారని రాజంపేట పార్లమెంటుకు సంబంధించినటువంటి ముస్లిం సామాజిక వర్గం ఆలోచిస్తుంది ముస్లిం సామాజిక వర్గానికి జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ టికెట్ కేటాయిస్తే అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ముస్లిం మత పెద్దలు దీమా వ్యక్తం చేస్తున్నారు. ఒకానొక వ్యక్తి రాజంపేట పార్లమెంటుకు సంబంధించినటువంటి ముకరం చాన్ ధైర్యంగాముందుకువచ్చిరాజకీయాలలో చురుగ్గా పాల్గొంటున్న సందర్భం అటువంటి నాయకులకు అవకాశం ఇస్తే సమస్యలపట్లఎప్పటికప్పుడుస్పందించగలుగుతారని ప్రజల నాడి. ఇప్పటికైనజనసేనపార్టీ అధినాయకుడు పవన్‌కళ్యాణ్ ఆలోచిం చాల్సిన అవసరం ఎంతైనా లేకపోలేదు.

## నేరేడు కొండ రాయుడి ఈనెల 31న ప్రత్యేక పూజ..

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం జింజరపెంట పంచా యతీ పరిధిలోని నేరేడు కొండలో వెలసిన శ్రీ నేరేడు కొండరాయుడు(వెంకటేశ్వరుడు) స్వామి కి ఈనెల 31వ తేదీన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా నేరేడు కొండ రాయుడు స్వామి ఆలయ ప్రాంగణంలో నాయిని చెరువు పల్లి పోతుల కృష్ణప్ప కళాకారుల బృందం ప్రత్యేక భజన కార్యక్రమాలు తోబాటు స్థానిక కళాకారుల బృందం చే హరినామ సంకీర్తన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని అదే విధంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## ప్రతి ఇంటికి మూడు ఉచిత సిలిండర్లు పంపిణీ

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు మండలం మోరగుడి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యజమ్మలమడుగు మండలం మోరగుడి గ్రామంలోబాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి మహిళకు నెల 1500 రూపాయలు అందిస్తారన్నారు. సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు. గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ



ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి మహిళకు నెల 1500 రూపాయలు అందిస్తారన్నారు. సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రామ సేవకులకు అభినందన

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 22వ తేదీ 2024 సోమవారం రామ జన్మభూమి అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రతి ఇంటికి అక్షింతలు చేర్చే కార్యక్రమం జనవరి ఒకటో తారీకు నుంచి అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ నిర్వహించాలని తెలిపిన నేపథ్యంలో ప్రొద్దుటూరులో ఆదివారం ఘనంగా రామసేవకుల అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ వివిధ క్షేత్రాలను కలుపుకొని అనేకమంది రామసేవకులతో ప్రతి వీధిలో అక్షింతలు పంచే కార్యక్రమం జయప్రదంగా జరిగిందని, ఇందులో పాల్గొన్నటువంటి గ్రామ సేవకులను అభినందిస్తూ శ్రీకృష్ణ గీతాశ్రమంలో కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు చీతీరాల నాగార్జున రావు, విభాగ్ సంపర్కు ప్రముఖ మారెళ్ళ మల్లికార్జున రావు, వివేకానంద సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీ నరసయ్య, కార్యదర్శి కే విజయకుమార్, నగర అధ్యక్షుడు నాగముని రెడ్డి కాల్వ చలపతి, రామసేవకులు పాల్గొన్నారు.



## చిన్న సింగనపల్లెలో అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**దువ్వూరు,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చిన్న సింగన పల్లె గ్రామంలో అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి ఘనంగా అమ్మవారిని అలంకరించి భక్తులు ఆ తల్లిని దర్శించుకున్నారు, ఆదివారం అయినందున చిన్న సింగంపల్లె గ్రామంలో వెలసివున్న అంకా లమ్మ తల్లి, ని ప్రత్యే కంగా అలంకరించ డంతో గ్రామస్తులందరూ అంకాలమ్మ తల్లి ని దర్శించుకుని కాయ కర్పూరం చెల్లించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



అంకాలమ్మతల్లి

# త్వరలో కాంగ్రెస్ గూటికి చేరనున్న కరుణాకర్ రెడ్డి



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : పుంగనూరు మండలం పాలెంపల్లె గ్రామానికి చెందిన రైతు సంఘాల సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షుడు నూతనకాల్వ కరుణాకర్ రెడ్డి త్వరలో కాంగ్రెస్ పార్టీలో పార్టీలో చేరనున్నట్లు ఆ పార్టీ పుంగనూరు నియోజకవర్గ కన్వీనర్ సింగం రామకృష్ణారెడ్డి చెప్పారు.కాగా ఆదివారం కరుణాకర్ రెడ్డి స్థానిక పార్టీ కార్యాలయంలో రామకృష్ణారెడ్డిని కలిసి చర్చించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కరుణాకర్ రెడ్డి గతంలో రైతు సంఘాల నాయకుడిగా పనిచేసి రైతు సమస్యలపై అలుపెరగని పోరాటం చేశార న్నారు.పైగా రైతు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశారన్నారు.ఫిబ్రవరి 1న పాలెంపల్లె గ్రామంలో కరుణాకర్ రెడ్డి సమక్షంలో సుమారు 100 మందికి పైగా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు వివరించారు.దీంతో పార్టీ బలోపేతం అవుతుందన్నారు.అదేవిధంగా పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తానంటూ కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో సింగం రామకృష్ణారెడ్డి పుంగనూరు రాజకీయాలపై కరుణాకర్ రెడ్డితో చర్చించారు.పుంగనూరులో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలంటూరామకృష్ణారెడ్డిదిశానిర్దేశంచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్,తులసి,పవన్ కుమార్ రెడ్డి,శ్రీదేవి,ఈశ్వర,సైదు,తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ కాలనీలో 20 కుటుంబాలు టిడిపిలో చేరిక

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 2 వార్డు భాగ్యనగర్ కాలనీకి చెందిన షేక్ హర్షద్ గారి ఆధ్వర్యంలో 20 కుటుంబాలను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి పార్టీలో చేరినవారు షేక్ గైబుసా వలి. హర్షద్. సుబ్బు. అల్లా బకాష్. రమణ. తానిషావలి. షేక్ మహబూబ్ బాషా. అరవింద్. శ్రీనివాసులు రెడ్డి. కిషోర్. భాస్కర్. ఋషి. ప్రసాద్అమీర్.నరసింహ. రాజశేఖర్. తదితరు కుటుంబాలు ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని పాత కొత్త కలియికను కలుపుకొని నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని నన్ను నమ్ముకుని వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకునికి, సేవ చేయడమే నా లక్ష్యమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి రాష్ట్ర కార్యదర్శి. రమణారెడ్డి జమ్మలమడుగు మండలం తెలుగుదేశం పార్టీ బాధ్యులు. నాగేశ్వర్ రెడ్డి ప్రొద్దుటూరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్. జబీబుల్లా . ముర్రా బాల పుల్లారెడ్డి బ్రదర్స్. జంబాపురం బ్రదర్స్. కసిరెడ్డి బ్రదర్స్. నవనీశ్వర్ రెడ్డి. జనసేన పార్టీ డాక్టర్ నాగార్జున తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు దేవగుడి కుటుంబం అభిమానులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిస్తున్న భూపేష్ రెడ్డి

# ప్రముఖ చెక్కభజన కళాకారుడైన బాల గురయ్యకు మరో రాష్ట్రంలో ఘన సన్మానం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** రాయలసీమలో పేరుగాంచిన చెక్కభజన అనే కళారంగానికి రూపకల్పాన్ని తయారు చేసిన రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత అయిన హుదయ పేటకు చెందిన ఎస్. భజన పుల్లయ్య శిష్యుడు బద్వేల్ కు చెందిన గొడుగునూరు, బాల గురయ్యకు హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘన సన్మానంచేశారు. ఆదివారం ఉదయం లలిత కళాభిరామ పించం, సాంస్కృతిక సేవాసంస్థ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చెక్కభజన కళాకారుల ప్రోత్సాహ బహుమతులలో భాగంగా కడప జిల్లా బద్వేల్ కు చెందినగొడుగునూరుబాలగురయ్యకు, అవార్డు రావడం ఎంతో హర్షించదగిన విషయం. ఈ విషయంపై గురువు బాల గురయ్యా మాట్లాడుతూ నన్ను అన్ని విధాలుగా విద్య నేర్పి అంచలంచలుగా పైకి తెచ్చిన మా గురువుకు నేనెంతో రుణపడి ఉన్నానని ఆయన అన్నారు. చిన్నతనం నుండి, పల్లె పల్లెల వాడవాడలా ఆయన వెంట ఉండి, క్రమశిక్షణతో మాకు విద్యను అందించిన మా గురువు ఎస్. భజన పుల్లయ్యకి శతకోటి వందనాలు అని తెలిపారు.

# నేడు రాజోలి రైతు బాధితులకు న్యాయం చేయాలని భూపేష్ పాదయాత్ర



టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** రాజోలి ప్రాజెక్టు కింద నష్టపోయిన రైతు బాధితులకు న్యాయం కోసం పాదయాత్ర చేస్తున్నట్లు జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ రెడ్డి తెలిపారు ఆదివారం ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ రాజోలు ప్రాజెక్టు కోసం రైతులు భూములు కోల్పోయిన వారికి ప్రతి రైతుకు నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం ఈయకపోవడంతో నేడు సోమవారం మధ్యాహ్నం పెద్దముడియం మండలం లోని పెద్దముడియం నుంచి పాదయాత్ర చేపట్టడం జరుగుతుందని ప్రాజెక్టులో నష్టపోయిన ప్రతి గ్రామాన్నిసందర్శించిన్యాయంచేసేంతవరకుపోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు ఈ పాదయాత్ర నిర్మిల్లిన గ్రామంలో ముగిస్తున్నాను నెమిలిన గ్రామంలో సాయంత్రం బహిరంగ సభ ఏర్పాటు చేశామని తెలిపారు ఇటీవల కాలంలో గండికోట ప్రాజెక్టు కింద నష్టపరిహారం ఇవ్వలేదని కొండాపురంలో పాదయాత్ర చేయడం జరిగిందని తెలిపారు ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ జగన్ ముఖ్యమంత్రి శిలాఫలకాలు వేయడమే సరిపోతుంది అని వాటిని పూర్తి చేసి రైతులను ఆదుకునే ఉద్దేశం లేదని వైఎస్ జగన్కు లేదన్నారు కాబట్టి బాధిత రైతులు అందరూ రాజోలు చేపట్టిన పాదయాత్రలో పాల్గొని ఈ పాదయాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు

# ఆశా కార్యకర్తల సమస్యలు గాలికొదిలేసిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఆరోపణలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అనేక సంవత్సరాలుగా అశా కార్యకర్తల దగ్గర పనులు చేయిస్తూ వారి సమస్యలు,సంక్షేమం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరిస్తున్నారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ విమర్శించారు. ఆదివారం స్థానిక ఎస్టీయు కార్యాలయంలో ఆశా కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ గర్భవతులకు బాలింత లకు ప్రజలకు అనేక వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయకుండా వారి శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు .అంగన్వాడీ, మున్సిపల్,సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో చొరవ చూపుతున్న రాష్ట్ర ప్రభుత్వం అశా కార్యకర్తల సమస్యలు పట్ల,వారి సంక్షేమం పూర్తిగా విస్మరిస్తున్నారన్నారు. నాలుగైదు వేల పాపులేషన్ ఉన్న ప్రాంతాల్లో ఒకే ఆశా దగ్గరే పని చేయిస్తున్నారని,ఎక్కువ పాపులేషన్ ఎక్కువగా ఉన్న ప్రాంతంలో అదనంగా ఆశాలను నియమించి,పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు.ఆశా కార్యకర్తలకు ఇచ్చిన సెల్ ఫోన్లు ఏమాత్రం వర్క్ చేయలేదని వాటిని మూలన పడేసి సొంత సెల్ ఫోన్లతో అప్లోడ్ చేస్తూ,సర్వేలు చేస్తున్నారని,పనిచేయని సెల్ ఫోన్ల స్థానంలో నూతన నాణ్యమైన సెల్ ఫోన్లు ఆశాలకు ఇవ్వాలని కోరారు.ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,పెరుగుతున్న ధరలకు అనుగుణంగావేతనాలుపెంపుదల చేయాలని,చట్టబద్ధంగా లీవులు సౌకర్యం అందుకు అనుగుణంగా జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ధనలక్ష్మి,ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, కుమారి, కల్పన,రేఖా,విమల రుక్మిణీ తదితరులు పాల్గొన్నారు

# అభాగ్యులైన వికలాంగులకు చేయూతనిచ్చి ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలి

– ఇంటి జాగాల కోసం వికలాంగుల సిద్ధం కండి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ పిలుపు

– అధికారులు స్పందించకపోతే పోరాటం తప్పదు.. సీపీఐ డిమాండ్...



**కలసపాడు మేజర్ న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని దాదాపు 2000 మంది పైబడి విభిన్న ప్రతిభా వంతులు ఉన్నారని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించి 5 లక్షల రూపాయలతో పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.మార్కెట్ యార్డ్ నందు ఆదివారం వికలాంగుల సంఘం నాయకులతో కలసి సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిధులుగా పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ఆయన మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో దాదాపు 1700మంది విబిన్న ప్రతిభా వంతులు ఉన్నారని వారికి అండగా నిలవాల్సిన ప్రభుత్వాలు కేవలం ఎన్నికల సమయాలలో అనేక హామీలు ఇచ్చి ఉపయోగించుకుంటున్నారని ఎన్నికల తర్వాత వారిని తక్కువ చేసి చూడటం షరా మామూలు అయిందని వారు పడుతున్న ఇబ్బందులను గుర్తించకుండా కేవలం పెన్షన్ తోనే సరిపెట్టడం సరికాదని వారికి ఇల్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు అటు కుటుంబాలకు భారమై కొంతమంది వివాహం చేసుకొని పిల్లల చదువుల కోసం అనేక కష్టాలు పడుతున్నటువంటి నేపథ్యంలో కనీసం కూడు గూడు నీడ కల్పించాల్సిన ప్రభుత్వాలు వారిని విస్మరిస్తున్నాయని ఆయన వాపోయారు బద్వేల్ పట్టణంలో ప్రారంభమైన వికలాంగుల ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా తీసుకెళ్తామని ఆయన అన్నారు ఇప్పటికైనా బద్వేల్ పట్టణంలో ఉన్న అధికారులు స్పందించి వికలాంగులకు ఇంటి స్థలాలు కేటాయించాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని ప్రభుత్వ భూములలో భూ పోరాటాలు నిర్వహించి ప్రతి వికలాంగుడికి మూడు సెంట్లు ఇంటి స్థలాన్ని పంచిపెడతామనిఆయనఅన్నారు ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ కార్యదర్శి పెద్దల్లపల్లి బాలు జిల్లా సమితిసభ్యులుపివెంకటరమణ ఏరియా కార్యవర్గ సభ్యులుపివిరమణవికలాంగుల సంఘం నాయకులు రఫీ భాష శీను సుబ్బయ్య హరి కొండయ్య దాదాపు 200 మంది వికలాంగులు పాల్గొన్నారు..



# నా కుమార్తె వివాహ వేడుకకు విచ్చేయండి

– మంత్రి,ఎంపీ,ఎమ్మెల్యేకు డి.ఆర్.ఉమాపతి రెడ్డి ఆహ్వానం

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** నా కుమార్తె వివాహానికి హాజరుకావాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి,మదనపల్లి నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ ఎస్.నిస్సార్ అహ్మదులకు కురబలకోట మండలం,అంగళ్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డి.ఆర్.ఉమాపతి రెడ్డి ఆహ్వాన పత్రికలను అందజేశారు.ఈ సందర్భంగాఆదివారంఉమాపతి రెడ్డి మాట్లాడుతూ తన కుమార్తె డి.ఆర్. మధురిమ వివాహం శేష్ కుమార్ రెడ్డితో ఫిబ్రవరి 11,2024న మదనపల్లె సమీపంలో గలకేఎన్ఆర్ఫంక్షన్‌హాల్‌నందునిర్వహించతలపెట్టామన్నారు.ఈ వివాహానికి విచ్చేసినూతనవధూవరులనుఆశీర్వదించాలని మంత్రి,ఎంపీ, ఎమ్మెల్యేలతో పాటువైకాపాప్రముఖులనుఆహ్వానించడంజరిగిందన్నారు.తనకుమార్తె వివాహానికిమంత్రి,ఎంపీ,ఎమ్మెల్యేవిచ్చేస్తామనిహామీఇచ్చినట్లుఆయన వెల్లడించారు.



# తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు అత్యవసరం: కే.కే



**చిట్వేలి మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ యువత ఉపాధ్యక్షులు కే .కే అలియాస్ కోటీశ్వర చౌదరి యువ గళం పాదయాత్ర సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు భవిష్యత్తు తరాలకు ఆశాజ్యోతి రాజకీయాలలో అపార చాణిక్యుడు చంద్రబాబు నాయుడు సమక్షంలో పాదయాత్రలో పాల్గొన్న ముఖ్య సభ్యులు తో కలిసి కేక్ కట్ చేసి సంతోషంగా జరుపు కొన్నామని కే .కే తెలియజేశారు .కే.కే మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన పూర్తిగా గాడి తప్పిందని అసమర్ధ ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నాడని నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగిపోయాయని సాఫ్ట్వేర్ పరిశ్రమ పూర్తిగా కుదేలు అయిపోయిందని మన తెలుగు రాష్ట్రానికి చెందిన ఎందరో సాఫ్ట్వేర్ ఇంజనీర్లు ప్రక్క రాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేసుకుంటున్నారని ఇలాంటి కష్టకాలంలో అపార రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి రాష్ట్రానికి కచ్చితంగా అత్యవసరమని ఇది ప్రజలు గుర్తించాలని కేకే తెలియజేశారు. జనవరి 27 2023 నా జీవితంలో మర్చిపోలేని రోజు కుప్పం లోని వరదరాజుల స్వామి ఆలయం నుండి యువగలం పాదయాత్ర ప్రారంభమైనది 100 నియోజకవర్గాలు 11 ఉమ్మడి జిల్లాలు 226 రోజులు3132కిలోమీటర్లుపాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసుకుని విశాఖపట్నం దగ్గర ముగిసిందని అన్నారురాష్ట్రానికి యువ నాయకుడు లోకేష్ పార్టీ కార్యకర్తల కోసం ఎంతవరకైనా వెళతాడని అది తన ప్రత్యక్షంగా చూసానని కష్టకాలంలో పార్టీకి ధైర్యాన్ని ఇచ్చి ప్రతి కార్యకర్తకు లోకేష్ సమర్ధుడు చంద్రబాబు నాయుడు కి తగిన వారసుడు శభాష్ అనిపించే విధంగా ఆయన ప్రవర్తించారని లోకేష్ అన్న సారథ్యంలో జరిగిన యువగలం పాదయాత్ర లో తను కీలకమైన రూట్ మ్యాప్ బాధ్యతలు తీసుకోవడం దానికి కిలారీ రాజేష్తనకుప్రాముఖ్యతఇవ్వడం నా జన్మ సార్ధకమైందనిరాష్ట్రభవిష్యత్తునుమార్చే ఇలాంటి పాదయాత్ర తను కూడా అందులో కీలకమైన పాత్రను పోషించడం లోకేష్ అన్నతో తిరిగిన క్షణాలు తన జీవితంలో మర్చిపోలేనని ఆయన తెలియజేయడం జరిగిందిఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ స్థానిక కార్యకర్తలు మండల నాయకులు పాల్గొన్నారు



# దయాబెటిస్ వైద్య శిబిరానికి విశేష స్పందన

**కమలాపురం మేజర్న్యూస్ :** స్థానిక సిఎస్ఐ టౌన్ చర్చి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన డయాబెటిస్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. రెవరెండ్ భరత్ హెరాల్డ్ బాబు ప్రార్థనతో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కడప డాక్టర్ మోహన్ డయాబెటిక్ స్పెషాలిటీ కేర్ సెంటర్ వైద్య బృందం ఈ శిబిరంలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు అందులో భాగంగా షుగర్ పరీక్షలు బిపి కంటికి సంబంధించి వైద్య సేవలు అందించారు. సుమారుగా 150 మంది వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకున్నారు, అవసరమైన వారికి మందులు కూడా అందించారు..



# బెస్ట్ యాక్టర్ అవార్డు

**పులివెందుల మేజర్న్యూస్ :** పులివెందుల మహేష్ మాఊరిసినిమాహీరో 2024 ఈ ప్రేమ , ఆప్యాయత , అభిమానం మీరు నాకు ఇచ్చిన పెద్ద గిఫ్ట్ , ఎప్పటికీ మర్చిపోలేనిది.సోషల్మీడియా లేకపోతే పులివెందుల మహేష్లేడు ఈ అవార్డు నా సోషల్ మీడియా ఫ్యాన్స్ గాని,నాఫ్యామిలీస్కానీఅందరికీ అంకితం చేస్తున్నాను . అందరి హీరోలకి ఫ్యాన్స్ ఉంటారు నాకు మాత్రం ఫ్యామిలీ ఉంది నా ఫ్యామిలీ మీరే రాయలసీమలో మొట్టమొదటిసారిగా అవార్డు తీసుకున్న పులివెందుల మహేష్ హీరో అనే పిలుపు చాలు అని తెలిపారు




# ధ్యానం నిత్యం అలవరచుకోవాలి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ధ్యానం నిత్యం అలవరచుకోవాలని ఓం మండలి శివశక్తి అవతార్ సేవా సంస్థాన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు దేవకీ మాతాజి సూచించారు. స్థానిక వసంతపేటలోని శ్రీ చౌడేశ్వరిదేవి తొగటవీర క్షత్రియ కల్యాణ మండపంలో ఆదివారం ఓం మండలి శివశక్తి అవతార్ సేవాసంస్థాన్ ఆధ్వర్యంలో శివ భోలా నాథుని సత్సంగం నిర్వహించారు. ఈ సందర్భంగా మాతాజీ మాట్లాడుతూ నిత్యం ధ్యానసాధన చేయడం ద్వార మానసిక, శారీరక రుగ్మతలు తొలగిపోతాయని ఆమె అన్నారు. నిత్యజీవితంలో క్రమం తప్పకుండా ఓంకార ధ్యానము చేయడం ద్వారా ఒత్తిడిని తొలగించుకుని ప్రశాంతంగా జీవించవచ్చున్నారు. ఏకాగ్రతతో సవాళ్లను సులభంగా జయించవచ్చని పేర్కొన్నారు. జీవహింస మహాపాపమని మాంసాహారం భుజించరాదని, శాఖాహారం తీసుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో మానవుడు యాంత్రిక జీవణం గడుపుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడన్నారు. ధ్యానం ద్వారా మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందని ధ్యానం సాధన ప్రాముఖ్యతను వివరించారు. ఆధ్యాత్మిక చింతన పెంపొందించు కోవాలని తొటివారి పట్ల గౌరవంగా ప్రవర్తించాలన్నారు. చెడుగుణాలను వదలి సన్మార్గంలో నడవాలని, సమాజంలో సహృద్భావ వాతావరణాన్ని తీసుకురావడానికి కృషిచేయాలన్నారు. సమావేశం అనంతరం భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది. కార్యక్రమంలో ఓం మండలి సంస్థ జాతీయ నాయకులు ద్వారకా దేవ్, విజయ్ దేవ్, అంజనాదేవి, స్థానిక నాయకులు అవ్వారు సుబ్బరామయ్య, ఉప్పల వెంకటరమణ, లీలావతి దేవి. శివకుమారి, తిరుపతిదేవ్, మల్లిఖార్జున్, భక్తులు పాల్గొన్నారు.



# సీఎం జగన్ రెడ్డిని ఓడించేందుకు జనం సిద్ధం

## – టిడిపి పట్టణ అధ్యక్షులు భవానీ ప్రసాద్

**మదనపల్లె,మేజర్న్యూస్ :** జగన్ రెడ్డిని ఓడించేందుకు జనం సిద్ధమని టిడిపి పట్టణ అధ్యక్షులు భవానీ ప్రసాద్,టిడిపి మీడియా కో-ఆర్డినేటర్ యర్రబల్లి వెంకట రమణారెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చంద్రబాబు పీలేరు బహిరంగ సభ విజయవంతం కావడంతోనే జగన్ రెడ్డికి కౌంట్ డౌన్ మొదలైందని ఆరోపిం చారు. వైఎస్ఆర్సీపీ దురాగతాలకు ప్రజా కోర్టులో శిక్షపడే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని జగస్ రెడ్డి,వైఎ స్సార్సీపీ నేతలు చెబుతుంటే, మరోవైపు ప్రజలు కూడా వారిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు.జగన్ రెడ్డి అహంకా రానికి,వైఎస్సార్సీపీ అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు రైతులు,యువత,ప్రభుత్వ ఉద్యో గులు అంతాసిద్ధమయ్యారన్నారు.ఎన్నికల తర్వాత వైఎ స్సార్సీపీ జెండా కనుమరుగ వనుందని, ఎన్నికల యుద్ధం మొదలైందని అందుకు టీడీపీ సిద్ధంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ఈ వైకాపాప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేయా లని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణా రెడ్డి, రూరల్ మండల అధ్యక్షులు దేవరరింటి శ్రీనివా సులు,రామ సముద్రం సీతప్ప,తట్టి వేణుగోపాల్ రెడ్డి,తమ్మిశెట్టి రామకృష్ణ,చుక్కావిజయ్ కుమార్, చల్లానరసింహులు,కత్తిలక్ష్మన్న,పసుపులేటి శ్రీని వాసులు, సికిందర్ తదితరులతోపాటు పలువురు పాల్గొన్నారు

